www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -121 బుధవారం 30 జూలై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## పాతికేళ్ల అవసరాలకు ప్రణాళికలు..!

25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు

పాతికేళ్ల అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళికలు రూపొందించాలి

మెట్రో పనులను వేగవంతం చేయాలి

ఎంఏయూడి సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జూలై29ప్రజావినికిడి:** :హైదరాబాద్ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారంరాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం మిగతాది 2లో...

## కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు



ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ

ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలకు బుద్ధి చెప్పాం

సిందూర్‌లో త్రివిధ దళాలు సత్తా చాటాయి

కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన త్రివిధ దళాలు

ఆపరేషన్‌పై కాంగ్రెస్, విపక్షాల తీరు దారుణం

సైన్యం స్థయిర్యం దెబ్బతినేలా వ్యాఖ్యాలు

హెడ్‌లైన్స్‌లో ఉండేలా చేస్తున్న వారికి ప్రజల్లో స్థానం లేదు

ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం

**న్యూఢిల్లీ,జూలై29ప్రజావినికిడి:** 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో రెండో రోజు చర్చలు వాడీవేడీగా సాగాయి. ప్రతిపక్షం సంధించిన ప్రశ్నలకు ప్రధాన పక్షమైన మోడీ బృందం దీటుగా బదులిచ్చింది. మంగళవారం జరిగిన చర్చలో ప్రధాని నరేంద్ర మోడీ సహా హోం మంత్రి అమిత్ షా ప్రతిపక్షాల అభ్యంతరాలను కొట్టిపారేశారు. సభ్యులందరి సమక్షంలో కాల్పుల విరమణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమేయం లేదని మోడీ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిందని ప్రధాని మిగతా2లో...



## పదండి ప్రజల్లోకి..

### స్థానిక ఎన్నికల్లో గెలిచి తీరాల్సిందే: మీనాక్షి నటరాజన్

**జూలై29ప్రజావినికిడి:** :'స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని ..' ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పార్టీ నాయకులకు, మిగతాది 2లో...

## భూ వివాదం కేసులో రేవంత్ రెడ్డికి ఊరట

పెద్దిరాజు తదితరులు వేసిన పిటిషన్ తిరస్కరణ

ఫిర్యాదుదారుకు కోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ,జూలై29ప్రజావినికిడి:** :తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసింది.అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీం కోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను మిగతాది 2లో...

## రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

ప్రాజెక్టుల్లో పేరుకున్న

పూడికను తొలగిస్తాం

26 లక్షల ఎకరాలకు

సాగునీరు అందిస్తున్న సాగర్

మంత్రి అడ్లూరితో కలసి

సాగర్ గేట్లు ఎత్తిన మంత్రి ఉత్తమ్



**నాగార్జునసాగర్, జూలై29ప్రజావినికిడి:** రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని, అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖల మిగతాది 2లో...

## కాళేశ్వరం నివేదిక సిద్ధం

సీల్డ్ కవర్‌లో సిద్ధం చేసిన పిసి ఘోష్ కమిషన్

త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించే అవకాశం



**హైదరాబాద్, జూలై29ప్రజావినికిడి:** :కాళేశ్వరం కమిషన్ నివేదికను పీసీ ఘోష్ కమిషన్ త్వరలోనే ప్రభుత్వంకు ఇవ్వనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కాళేశ్వరం కమిషన్ నివేదికను సీల్డ్ కవర్‌లో ఉంచారు. దాదాపు 500 పేజీలతో తుది నివేదికను కమిషన్ ఇవ్వనుంది. 3 వేల పేజీలతో మొత్తం డాక్యుమెంట్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఆగస్టు ఒకటి లేదా రెండో తేదీన నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి నివేదికను స్వీకరించి..ప్రభుత్వానికి మిగతాది 2లో...




## గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్‌గా బి.పి పాండే

**హైదరాబాద్,జూలై29:** కేంద్ర ప్రభుత్వం గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్‌గా బి.పి.పాండే నియమిస్తూ కేంద్ర జలశక్తి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మిగతాది 2లో...

## రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేయాలి : కేసీఆర్



**హైదరాబాద్, జూలై29ప్రజావినికిడి:** రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం.. వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం.. రాజీ లేని పోరాటాలు మరింత ఉధృతం చేయాలి అని బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా.. ఆంధ్రా ప్రభుత్వం నిర్మించ నున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువరించాల్సిందే అని కేసీఆర్ తేల్చిచెప్పారు. అందుకు బీఆర్ఎస్ పార్టీ మిగతాది 2లో...

## 20 నెలల్లోనే కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత..



### స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి : కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల,జూలై29ప్రజావినికిడి:** :20 నెలల కాల వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత మూటగట్టు కుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. సిరిసిల్లలో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు.మీ అందరిలో ఒకడిగా ఉంటాను. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు మంచిరోజులు రాబోతున్నయి. ఇప్పుడు ప్రజలకు కేసీఆర్ విలువ తెలుస్తుంది. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేయాలి. బూత్ స్థాయిలో మెజారిటీ తీసుకురావాలి. ఎంత పెద్ద నాయకుడైన ఊర్లో మెజారిటీ తీసుకురావాలి. చినుకు చినుకు కలిసి వరద అయినట్లు ప్రతి ఒక్క ఓటును రాబట్టుకోవాలి. పోయిన కాడనే వెతుక్కోవాలి.. మళ్లీ గులాబీ జెండా ఎగురవేయాలి. ప్రతి ఒక్కరికి సమాధానం చెప్పాలంటే ప్రతి సీటు గెలవాలి అని కేటీఆర్

## యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు

లెక్కకు మిక్కలిన యూరియా ఎక్కడుంది

ప్రభుత్వం తక్షణమే జవాబు చెప్పాలి

జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా సున్నా

ఖమ్మం ఇక బిజెపి అడ్డా కాబతోంది

బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ దోబూచులాల

జిల్లా పర్యటనలో కార్యకర్తల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



**ఖమ్మం, జూలై29ప్రజావినికిడి:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేందప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## పాతికేళ్ల అవసరాలకు ప్రణాళికలు..!

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.' దయచేసి దాడులు ఆపండి' అని పాక్ డీజీఎంఓ మన డీజీఎంఓను వేడుకోవడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించామని సభకు మోడీ వివరించారు.భారత్, పాకిస్థాన్ యుద్ధం విరమణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాత్ర లేదని ప్రధాని ధైర్యంగా చెప్పాలని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. మోడీకి దమ్ముంటే ట్రంప్ అబద్ధాలకోరు అని సభా వేదికగా చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేత సవాల్‌ను స్వీకరించిన మోడీ తమకు యుద్ధం ఆపాలని ఏ దేశాధినేత చెప్పలేదని స్పష్టం చేశారు. అంతేకాదు ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తనకు మూడు నాలుగు సార్లు కాల్ చేసి.. పాక్ భారీ దాడికి సిద్ధమవుతోందని హెచ్చరించారని మోదీ అంగీకరించారు. కానీ, తాను మాత్రం మేము పాక్‌కు దీటుగా బదులిస్తామని ఆయనతో చెప్పినట్టు ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. **ఆ పార్టీ కారణంగానే..** ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచం మద్దతు తమకు లభించిందని, కానీ కాంగ్రెస్ మద్దతు లభిచండం లేదని మోడీ అన్నారు. అంతేకాదు ఆ పార్టీ కారణంగానే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కోల్పోయామని ఆయన విమర్శించారు. పీఓకే ఒక్కటే కాదు సింధు జలాల ఒప్పందం కూడా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని, మాజీ ప్రధాని నెహ్రూ పాకిస్థాన్‌కు డ్యాంలు కట్టుకునేందుకు డబ్బులు కూడా పంపారని మోడీ ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణి వ్యవస్థను పటిష్టం చేశామని ప్రధాని సభికులకు తెలియజేశారు.ఆపరేషన్ సిందూర్‌తో దాయాదికి భారత్ మూడు విషయాల్ని చాలా స్పష్టంగా అర్థమయ్యేలా చేసిందని మోడీ అన్నారు. ఒకవేళ భారత్‌పై ఉగ్రదాడికి పాల్పడితే.. మేము మాదైన స్టయిల్లో.. సమయం చూసుకొని బదులిస్తాం. మా వద్ద అణ్వాయుధాలు ఉన్నాయని పాక్ చేసే బ్లాక్ మెయిల్స్‌కు మేము వెరవం. ఇక మూడోది.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ప్రభుత్వాన్ని.. ఉగ్రవాదులను మేము వేర్వేరుగా చూడము అని మోదీ పేర్కొన్నారు.

## పదండి ప్రజల్లోకి..

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమావేశమయ్యారు. పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులూ హాజరయ్యారు. అయితే ఆమె జిల్లాల వారీగా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు పిసిసి అధ్యక్షుడుఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లూ పాదయాత్రలో పాల్గొంటారు.

## గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌గా బి.పి పాండే

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఆఫీసు తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు రెండు రాష్ట్రాలు అంగీకరించిన నేపథ్యంలో ప్రస్తుతం కొత్త ఛైర్మన్ ను నియమించడం పట్ల ఆసక్తి నెలకొంది. గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 2014 సెక్షన్ 85 కింద మే 28 ఏర్పాటు చేశారు. ఈ బోర్డు కేంద్ర జలశక్తి అధీనంలో పని చేస్తుంది. గోదావరి నదిపై ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వాటాల నిర్వహణ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి వివాదాల పరిష్కారంపై ఇది పనిచేస్తుంది. కాగా ప్రస్తుతం బోర్డు చైర్మన్ గా ఏకే ప్రధాన్ బాధ్యతలు నిర్వహిస్తుండగా కేంద్ర జలశక్తి శాఖ బి.పి.పాండేను కొత్త ఛైర్మన్ గా నియమించింది. తెలుగు రాష్ట్రాల మధ్య పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు వివాదంపై కొత్త ఛైర్మన్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేయాలి : కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలని పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

## 20 నెలల్లోనే కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత..

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు.గత పదేళ్ళలో ప్రజలకు చేయాల్సిన పనులన్నీ చేశాము. ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయారు. రైతులకు కేసీఆర్ సాగునీళ్లు, రైతుబంధు, రైతుభీమా ఇచ్చారు. కార్యకర్తలందరూ కలిసి పని చేయాలి. మనం కూసున్న చెట్టు కొమ్మను మనమే నరుక్కున్నాము. ప్రజలంతా బీఆర్ఎస్‌కే ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రతి రైతు తినే పళ్ళెంలో మట్టి పోసుకున్నామని బాధపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేదు. రైతుబంధు రాదు, రైతు బీమా రాదు, బోనస్ రాదు. కానీ ఓట్లు ఉన్నప్పుడే నోట్లు వేస్తున్నాడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.రైతులకు యూరియా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక ప్రభుత్వం మోసం చేస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని మభ్యపెట్టారు. రిజర్వేషన్ల కోసం ఢిల్లీ పోయి ధర్నా చేస్తామంటున్నారు.. కూట్లే రాయి తీయనోడు ఏట్లే రాయి తీస్తామంటున్నారు. సీఎం చేతిలో ఉన్న పనులు చేయడం లేదు. రేవంత్ రెడ్డిని తిడితే.. బండి సంజయ్‌కి ఏం నొప్పి. తెలంగాణలో గులాబీ జెండా లేకుండా చేయాలి గోదావరి నీళ్లు ఆంధ్రకు వదిలేయాలి.. అనేది బండి సంజయ్, రేవంత్ రెడ్డి గూడుపుటాని. కేసీఆర్ ఉంటే నీళ్లు, నిధులు ఎవరికి పోనియ్యడనే దురుద్దేశ్యంతో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుట్రలు చేస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు.కులం,మతం ముసుగులో మళ్ళీ మోసపోవద్దు. మహిళలకు 2500లు అన్నాడు హామీ ఏమైంది ఒక్కో మహిళకు రేవంత్ రెడ్డి 50వేలు బాకీ ఉన్నాడు. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చోడిలా వ్యవహరిస్తున్నారు. సీఎం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ఢిల్లీ పోయి రేవంత్ రెడ్డి పీకిందేమి లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఫాల్తూ మాటలు మాట్లాడుతున్నారు. సీఎం తిట్టుడు బంద్ చేస్తే నేను తిట్టుడు బంద్ చేస్తా. సీఎం దిక్కుమాలిన పనులు చేస్తున్నాడు. ప్రజలు నమ్మి మోసపోయారు. ప్రజలు స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కడితే మళ్లీ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతుంది. కార్యకర్తలు బేషజాలకు వెళ్లొద్దు అని కేటీఆర్ సూచించారు.

## భూ వివాదం కేసులో రేవంత్ రెడ్డికి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఆశ్రయించారు.ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధించిన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు- సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు-, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. భూ వివాదం వ్యవహారంలో సొసైటీ- స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్య పై పెద్దిరాజు ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పీఎస్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి 2020లో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. ఫిర్యాదు దారు ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంది. రేవంత్‌పై నమోదైన కేసును కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పు అనంతరం.. కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ పెద్దిరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిష్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం డిస్మిస్ చేసింది.పిటిషన్‌లో.. ఉత్తర్వులు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని సీజేఐ జస్టిస్ గవాయ్ తెలిపారు. ఒక న్యాయవాదిగా న్యాయమూర్తిపై వ్యాఖ్యలు చేస్తూ .. పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.పెద్దిరాజుతోపాటు- ఆయన తరఫు న్యాయవాది రితేష్ పాటిల్‌కు ధర్మాసనం కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణకు పిటిషనర్ పెద్దిరాజు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలిచ్చింది. కోర్టు సాక్షిగా పిటిషనర్ తరఫు న్యాయవాది రితీష్ పాటిల్ క్షమాపణ కోరారు. అందుకు నిరాకరించిన సీజేఐ.. పిటిషన్ రాసేటప్పుడు, దాఖలు చేసేటప్పుడు గుడ్డిగా ఎలా వేశారని ప్రశ్నించారు. పిటిషన్ ఉపసంహరించుకునేందుకు అనుమతివ్వాలని న్యాయవాది రితీష్ పాటిల్ కోరగా.. అందుకు సీజేఐ నిరాకరించారు. పిటిషన్ దాఖలు చేసే ముందు న్యాయవాదిగా అన్ని విషయాలు చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీసుపై లిఖిత పూర్వకంగా సమాధానం ఆదేశించారు. సమాధానం ఆమోదయోగ్యంగా ఉంటేనే కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని స్పష్టం చేస్తూ... విచారణ ఆగస్టు 11కు వాయిదా వేశారు.

## రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జున సాగర్ మనకు ఆధునిక దేవాలయం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 ఏళ్ల తర్వాత జులైలోనే నాగార్జున సాగర్ జలాశయం నిండిందని తెలియజేశారు. సాగర్ కు దివంగత ప్రధాని నెహ్రూ గాంధీ పునాది వేస్తే దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించిన గొప్ప ప్రాజెక్టు ఇది అని కొనియాడారు. సాగర్ కాలువల ద్వారా రెండు రాష్ట్రాల్లోని ప్రతీ ఎకరాకు నీరు చేరిందని, మన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి పండిందని ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు- వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు. తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు- అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు- నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు- ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు, అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

## కాళేశ్వరం నివేదిక సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించే అవకాశాలు ఉన్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చోటు-చేసుకున్న లోపాలు, వాటి ఆధారాలతో భారీ నివేదికను సిద్ధం చేశారు. కమిషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు నిధులు విడుదల చేసినట్లు- పీసీ ఘోష్ కమిషన్ గుర్తించింది. విచారణ సందర్భంగా ఐఏఎస్ అధికారులు చెప్పిన అంశాలపై ప్రత్యేక ప్రస్తావన చేసింది. ఐఏఎస్, ఇంజనీర్లకు సమన్వయ లోపం ఉన్నట్లు- కమిషన్ గుర్తించింది. నాటి ప్రభుత్వ పెద్దలు నేరుగా క్షేత్రస్థాయి సిబ్బందితో సంప్రదింపులు చేయడంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు సమాచారం లేకుండా పోయింది. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదు. పూర్తిస్థాయి అనుమతులు లేకుండానే డిజైన్ల మార్పు చేసినట్లు- గుర్తించారు. డీపీఆర్ మార్పులు, మొదట్లో చెప్పిన డీపీఆర్, తర్వాత డీపీఆర్లో మార్పులు, నిధుల సేకరణ ఎలా జరిగిందో వివరించే అవకాశం ఉంది. హైలెవల్ కమిటీ- అనుమతి లేకుండానే బడ్జెట్ రిలీజ్ గుర్తించింది. మూడు బ్యారేజీలకు సంబంధించిన ఆర్థిక పరమైన అంశాలను వేరువేరుగా పొందుపర్చింది. అధికారుల తప్పిందం అంశాలపై లీగల్ అంశాలతో సిఫార్సు చేసింది. బహిరంగ విచారణ సందర్భంగా సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో అంశాలను చేర్చింది. గతేడాది జూన్ నుంచి జస్టిస్ ఘోష్ కమిషన్ ప్రత్యక్ష విచారణ చేపట్టింది. వందల అఫిడవిట్లు-, బహిరంగ విచారణలు, ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికలు, విజిలెన్స్, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో గత ప్రభుత్వం ఆమోదించిన మంత్రి మండలి మినిట్స్, ప్రభుత్వం సమర్పించిన వేల పేజీల సమాచారాన్ని కమిషన్ పూర్తిగా పరిశీలించింది. అన్నింటి నుంచి కీలక ఆధారాలను కమిషన్ సేకరించింది. మూడు బ్యారేజీల్లో చోటు-చేసుకున్న లోపాలు, వాటికి సంబంధించిన ఆధారాలతో నివేదికను సిద్ధం చేసిందని తెలుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌లు కమిషన్ విచారణకు హాజరైన విషయం తెలిసిందే.


## యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్‌లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని... కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. యూరియా విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి రామచంద్ర రావు సవాల్ విసిరారు. ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు సేకరిద్దాం అని, తనది తప్పైతే రాజీనామా చేస్తానంటూ సవాల్ చేశారు. యూరియా సరఫరా విషయంలో ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు తీసుకోవచ్చని, అందులో తాము చెప్పేది అబద్ధమైతే తాను రాజీనామాకు సిద్ధమని.. మరి తుమ్మల రాజీనామా చేస్తాడో చూడాలని రామచంద్ర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు.సీఎం రేవంత్ కుర్చీ కాపాడుకోవాడం కోసమే తన సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందని, అందువల్లే మీనాక్షి నటరాజన్ పాదయాత్ర కూడా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలి, కానీ అందులో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించకూడదు. బీసీ బిల్లుకు బేషరతుగా మద్దతు ఇచ్చింది బీజేపీ మాత్రమే. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిందే. ఒక్క శాతం తగ్గిన ఊరుకునేది లేదు' అని హెచ్చరించారు. 'మొన్న బండి సంజయ్ చెప్పాడు.. ఇది బీసీ రిజర్వేషన్ కాదు, ముస్లింల రిజర్వేషన్ అని. మేము ముస్లింలకు వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతుంది. ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదు. కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద దేశంలో ప్రతి రైతుకు డబ్బులు పడ్డాయి. ఖమ్మంలో కూడా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ, ఖమ్మం జిల్లా ప్రజలు బీజేపీ మీద విశ్వాసంతో ఉన్నారు. ఖమ్మం జిల్లాలో గెలుపే లక్ష్యంగా అందరూ పని చేయాలి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.

## మానవత్వం చాటుకున్న రాహుల్

**న్యూఢిల్లీ, జులై 29ప్రజావినికిడి :** కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి మానవత్వం చాటుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో తల్లిదండ్రులను కోల్పోయిన 22 మంది పిల్లలను దత్తత తీసుకోవాలని ఆయన నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేత నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కాగా, పహల్గాంలో ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. దాడిలో 26 మంది టూరిస్టులు చనిపోయారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 30 జూలై 2025

# మాపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు.

## బిజెపి అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(మహేశ్వరం):జులై 29,**
మాపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని బిజెపి అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారం ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి మా భార్యను అంటే సబితా రాజశేఖర్ రెడ్డి ఎక్స్ కార్పొరేటర్ గాయత్రి నగర్ మా గ్రామం మామిడిపల్లిలో గత నాలుగు ఐదు నెలల నుంచి నేను ప్రెస్టేజ్ గ్రూప్ వైష్ణ గ్రూప్ కంపెనీల మీద ల్యాండ్ గ్రాఫింగ్ జరిగిందని ఎమ్మార్వో ఆర్డిఓ కి కలెక్టర్ కి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. స్థానిక బడంగ్పేట్ మున్సిపాలిటీలో మా మామిడిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు టిఆర్ఎస్ ఎక్స్ కార్పొరేటర్ నామీద డబ్బుల కోసం అని బ్లాక్ మెయిల్ చేసిన నట్లుగా మాట్లాడిన చుక్క శివకుమార్ పవన్ యాదవ్ మీరు అబద్ధము నిరూపించుకోనికే



నేను మద్ది రాజశేఖర్ రెడ్డి మన హనుమాన్ దేవాలయంలో హనుమాన్ విగ్రహం పైన చేతులు పెట్టి నేను బ్లాక్ మెయిల్ చేయలేదని వాళ్లకు ఫోన్ చేయలేదని నేను ధర్మం తింటున్నా. ప్రెస్టేజ్ గ్రూపు చెందిన ఎడ్ల కృష్ణారెడ్డి కి నేను ఎక్కడ డబ్బులు అడగ లేదని ఫోన్ చేయలేదని నేను దేవుని మీద ప్రమాణం చేస్తున్నా హనుమంతు మీద ఒట్టేసి నేను డబ్బులు అడిగినట్లయితే నేను నా భార్యా మా ఫ్యామిలీ సర్వనాశనం కావాలి. ఒట్టేసిన మీరు ఇద్దరు ఎక్స్ కార్పొరేటర్లు మీరు కూడా ఇలానే ధర్మం తినాలి మీరు కూడా వైష్ణవి గ్రూపు దగ్గర, అదేవిధంగా ప్రెస్టేజ్ గ్రూపు దగ్గర మీరు కూడా ఎక్కడ డబ్బులు అడగలేదని ధర్మం తినాలి నిజము అనుకోవాల్సి వస్తది మీ కుటుంబాలు సభ్యులు కూడా సర్వనాశనం కావాలని హనుమంతుని శ్రీరామచంద్ర భగవాన్ ని కోరుతా ఉన్నాను. నేను నిరంతరం భారతీయ జనతా పార్టీలో సిద్ధాంతం కోసమే పని చేస్తాను

# జిహెచ్ఎంసి ఎంటమాలజీ సిబ్బందికి (వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్) పీపీఈ కిట్ల పంపిణీ..

## -కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** మంగళవారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి ఎంటమాలజీ సిబ్బందికి ప్రభుత్వం అందిస్తున్న పీపీఈ కిట్లను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఎంటమాలజీ సిబ్బంది నిరంతరం ప్రజల ఆరోగ్యం,రక్షణ కోసం పనిచేస్తున్న సిబ్బందికి వారి ఆరోగ్యం కూడా కాపాడుకునేందుకు ఈ పీపీఈ కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏ ఈ రవీందర్ రెడ్డి, సూపర్వైజర్ నరేందర్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

# సాకి చెరువు కట్ట పైకి మహనీయుల విగ్రహాలు

## - పటాన్చెరు ఎమ్మెల్యే గూడెంమహిపాల్ రెడ్డి





**ప్రజా వినికిడి,(పటాన్చెరు):**
జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని రహదారికి ఇరువైపులా ఉన్న మహనీయుల విగ్రహాలను సాకి చెరువు కట్ట పైన ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.
మంగళవారం సాయంత్రం జాతీయ రహదారుల సంస్థ అధికారులతో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులను ఆయన పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ మూలంగా రామచంద్రపురం తో పాటు పటాన్చెరు డివిజన్ పరిధిలోని రహదారి సమీపంలో గల మహనీయుల విగ్రహాలు వేరే చోటికి తరలించాల్సి వస్తుందని తెలిపారు.
ప్రధానంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని మహాత్మా బసవేశ్వరుడి విగ్రహం, ప్రజా గాయకుడు గద్దర్,స్వామి వివేకానంద,కొండ లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ అమరవీరుల స్థూపం, చాకలి ఐలమ్మ,రాణా ప్రతాప్,సర్వాయి పాపన్న,చత్రపతి శివాజీ విగ్రహాలను సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మహాత్మ గాంధీ విగ్రహాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోకి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఇక్రిశాట్ పక్కన,చాచా నెహ్రూ విగ్రహాన్ని ఐబి సమీపంలోకి తరలించనున్నట్లు తెలిపారు.
రహదారి విస్తరణలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించిన మధుయాష్కీ గౌడ్



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** కేంద్ర మాజీ మంత్రివర్యులు, స్వర్గీయ జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులో స్ఫూర్తి స్థల్ లోని వారి ఘాట్ వద్ద టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ హాజరై నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ కలిసిన జైపాల్ రెడ్డి సతీమణి లక్ష్మీ ని, సోదరుడు పద్మా రెడ్డిని,సీఎం రేవంత్ రెడ్డి సతీమణి గీత ని పలకరించారు. తనకు విద్యార్థి దశ నుంచి జైపాల్ రెడ్డితో అనుబంధం ఉందని,అమెరికా లో ఉన్నప్పుడు తిరిగి భారతదేశానికి రావాలి అని,రాజకీయాల్లో పాల్గొనాలని తనను ప్రోత్సహించారని మధుయాష్కీ పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి తో కలిసి పార్లమెంటులో పనిచేయడం,వారితో అనుబంధం మరువలేనిదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ, తెలంగాణ ఏర్పాటు కోసం వారితో మమేకమై పని చేసిన మీరు మరువలేనిదన్నారు. విలువలు,నిబద్ధతతో కూడిన రాజకీయ నేతగా జైపాల్ రెడ్డి అందరికీ ఆదర్శవంతుడని భవిష్యత్ తరాలకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్ లో నల్లమందు కలకలం..

**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జులై 29,**
రాజేంద్రనగర్ లో నల్లమందు కలకలం కలకలం రేపింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి పాండురంగానగర్ లో 750 గ్రాముల నల్ల మందును జిల్లా ఎక్సయిజ్ టాస్క్ ఫోర్స్ సిఐ ప్రవీణ్ సిబ్బంది తో కలిసి పట్టుకున్నారు. రాజస్థాన్ కు చెందిన దినేష్ అనే నిందితుడిని అరెస్ట్ చేసి,అతనివద్ద నుంచి 3,50,000 రూపాయల విలువచేసే నల్లమందు,ఓ బైక్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.



# నాగ పంచమి.. ఆలయాలకు పోటెత్తిన భక్తులు..





**ప్రజావినికిడి,(శంషాబాద్):జూలై 29,** నాగ పంచమి నేపథ్యంలో మంగళవారం వారి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. శంషాబాద్ మున్సిపల్ కేంద్రం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో నాగు పంచమి పండుగ సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయాబస్తీలకు చెందిన మహిళలు తమ తమ గ్రామాల సమీపంలో ఉన్న పాముల పుట్టల వద్దకు వెళ్లి పుట్టలను పసుపు కుంకుమలతో అందంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఫోటోలో పాలు పోసి ప్రత్యేకంగా తయారు చేసిన జొన్న పేలాలను పుట్టలపై ఉంచి పూజలు నిర్వహించారు. మరికొన్ని గ్రామాలకు చెందిన మహిళా భక్తులు ప్రముఖ చారిత్రాత్మక శ్రీ వేణికొండ సిద్దేశ్వర స్వామి ఆలయం లో ఉన్న జంట నాగుల విగ్రహాలకు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మొత్తం మీద నాగుల పంచమి పండుగ కు పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించడానికి పెద్ద ఎత్తున భక్తులు రాకపోకలు సాగిస్తుండడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. నాగుల పంచమి రోజు పుట్టపై పెట్టి పూజలు చేసిన జొన్న పే లాలను ప్రసాదంగా స్వీకరిస్తే రాఖీ పౌర్ణమి నాడు చంద్రుని చూసిన దోషం పోతుందని ఈ ప్రాంతం ప్రజల్లో నమ్మిక. అందుకోసమే ఈ పండగకు ప్రత్యేకత నెలకొందని పలువురు మహిళలు అభిప్రాయపడ్డారు.

# మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం..

## నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీకి ఘన సన్మానం.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకుందాం.-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులునెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.**

**పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మోడీ ప్రభుత్వం. -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు హరిభూషణ్ పటేల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,ప్యాట అశోక్,వంశీ కృష్ణ,మల్చలం మురళి,ఇసునాతి శ్రీనివాస్,మోహన్ సింగ్,బోయ కుర్మయ్య,శ్రీనివాస్ చారి,సుధాకర్ అప్ప తదితరులు పాల్గొని,నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీ అన్ని పార్టీల కన్న భిన్నమైనదని, ప్రపంచం లోనే అతిపెద్ద పార్టీ బిజెపి అని అన్నారు. 11 కోట్ల సభ్యత్వం కలిగిన పార్టీ లో షాద్ నగర్ పట్టణం లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతీ ఒక్కరూ గర్వ పడాల్సిన అంశం అని అన్నారు. మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ లక్ష్యం తో పనిచేస్తూ ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ అనేక సమస్యలకు పరిష్కారం చేసి చూపించారు అని అన్నారు. ఆటవికముగా ఉన్న త్రిబుల్ తలాక్ ను రద్దు చేసి ముస్లిం మహిళలకు అండగా నిలిచారని,అదేవిదంగా కోట్లది ప్రజల ఆకాంక్ష అయోధ్యలో రామ మందిర నిర్మాణం,ఎన్ ఆర్ సి లాంటి చెట్టం చేసి దేశ భద్రతకు ఉన్న ముప్పును కాపాడారని అన్నారు. ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టిన మోడీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుక వెళ్ళాలని అన్నారు అదేవిదంగా పదేళ్లుగా రాష్ట్రం లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజలని పూర్తిగా మోసం చేసిందని,ఇటీవల అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజలను మోసం చేసిందని,ఆ రెండు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని అన్నారు. సంస్థా గతముగా బీజేపీని భలోపేతం చేసుకుంటూ రాబోయే లోకల్ బాడీ ఎన్నికలకు తాయారు కావాలని అన్నారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,దేశంలోని పేద ప్రజల అభివృద్ధి కోసం మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,కాంగ్రెస్ పార్టీ మోసలని ప్రజల ముందు ఎండగట్టాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ,అంకిత భావంతో ముందుకు సాగాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయమే లక్ష్యం గా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులు గజ్జల ప్రవీణ్, నర్సింహా, విజయ్,రమేష్ రామకృష్ణ,అనిల్ గౌడ్,అనిత తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి..

## -భారత మాజీ లెజెండ్రీ క్రికెటర్ కపిల్ దేవ్..








**ప్రజావినికిడి, (శంషాబాద్):**
విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని భారత మాజీ లెజెండ్రీ క్రికెటర్ కపిల్ దేవ్ అన్నారు. శంషాబాద్ మండలం ముచింతల్ గ్రామంలోని జూపల్లి బాలమ్మ మెమోరియల్ మండల పరిషత్ హై స్కూల్ మైల్ స్టోన్ సెలబ్రేషన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత మాజీ క్రికెటర్ కపిల్ దేవ్,ఆర్టీసీ ఎండి సజ్జనార్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కపిల్ దేవ్ మాట్లాడుతూ, పాఠశాల లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులు కేవలం మాతృభాష నే కాకుండా అంతర్జాతీయంగా ఉండే అన్ని భాషలు నేర్చుకోవడానికి ప్రయత్నించాలన్నారు. విద్యార్థులు అన్ని భాషల్లో ప్రావీణ్యం ఉంటే ప్రపంచ స్థాయిలో జరిగే ఎలాంటి పోటీలోనైనా సునాయాసంగా విజయం సాధించవచ్చునని రుజువు చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు అలాగే క్రీడలో ప్రావీణ్యం పొందే విద్యార్థులకు తాను ఆర్థికంగా సహాయం అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. ఈ పాఠశాలను ప్రారంభించడానికి గత సంవత్సరం ముచింతలకు వచ్చినప్పుడు ఈ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకుంటారోన ని అనుకున్నానని కానీ ఇప్పుడు చూస్తే 800 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకుని పాఠశాలలో చేరడం తనకు చాలా చాలా సంతోషం కలిగించింది అన్నారు తన కృషి ఫౌండేషన్ తో పాటు జూపల్లి కుటుంబానికి చెందిన మై హోమ్స్ ఫౌండేషన్ వారు ముందుకు వచ్చి ఈ పాఠశాల ఏర్పాటుకు సహకరించడంతోపాటు అన్ని రకాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యా ప్రాప్తి ఎక్కువగా జరగడానికి తోడ్పడుతూ అందించడం ఎంతో ప్రశంసనీయమన్నా రు. దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లడానికి విద్య ఎంతో అవసరమని విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు ఎదగాలంటే విద్య ఎంతో అవసరం అని ఆ విద్యను ఈ పాఠశాలలో తప్పకుండా నేర్చుకుంటారని తాను పూర్తిగా విశ్వసిస్తున్నట్టు తెలిపారు. మీడియా కూడా తన పూర్తి సహకారం అందించి విద్యా ప్రాప్తి ఎక్కువగా జరిగేటట్లు తోడ్పడాలని ఆయన కోరారు ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తూ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పూర్తిస్థాయిలో ఉండేటట్టు ఉండేటట్టు చేయాలనికోరారు. అనంతరం తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జన మాట్లాడుతూ మై హోమ్ గ్రూప్ ఖుషిఫౌండేషన్ తో కలిసి ముచ్చింతల గ్రామంలో ఇంత మంచి పాఠశాలను ఏర్పాటు చేయడం చాలా ప్రశంసనీయ మని కొనియాడారు ఇంత పెద్ద ఎత్తున ఒక ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుచేసిన రామేశ్వరావుని ఆయన సోదరుడు జగపతిరావు తో పాటు ఖుషి ఫౌండేషన్ చైర్మన్ భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ల కృషి అనిరత సాధ్యమని ఆయన కొనియాడారు. ఈ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం తరఫున కృషిచేసిన డీఈవో ఎంఈఓ లను కూడా ఆయన ప్రశంసించారు. ఈరోజుల్లో ఇలాంటి పాఠశాల ముచింతల గ్రామంలో ఏర్పాటు కావడం ఈ పాఠశాలలో ఉండే సౌకర్యాలను చూసి శంషాబాద్ మండలం ఇతరాత్ర గ్రామాలలోని విద్యార్థులంతా పెద్ద సంఖ్యలో ఈ పాఠశాలలో చదువు నేర్చుకోవడానికి చేర చేరడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. అలాగే డిఆర్డీఏ సైంటిస్ట్ సతీష్ రెడ్డి కూడా ఈ పాఠశాల విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థులకు రక్షణ రంగంలో ఇక్కడ తయారయ్యే యుద్ధ సామాగ్రి కోసం వివరిస్తూ డి ఆర్ డి ఎ ఏర్పాటు లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం తయారు చేయించిన యుద్ధ పరికరాలను తీసుకొని భారత సైనికులు ఇటీవల జరిగిన పాకిస్తాన్ యుద్ధంలో విజయం సాధించిన తీరు కోసం విద్యార్థులకు వివరించిన తీరు కూడా ఎంతో ప్రశంసనీయమన్నారు. వీరందరి ఆదర్శాలను నెరవేర్చడానికి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పట్టుదలతో విద్యాభ్యాసం చేసి ఈ పాఠశాలను జిల్లాలోని ఆదర్శ పాఠశాలగా చేయాలని ఆయన సూచిస్తూ తన వంతు సహాయంగా ముచింతల గ్రామానికి ఆర్టీసీ బస్సులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు సాధించడానికి తోడ్పడునందిస్తానని హామీ ఇచ్చారు. మై హోమ్ వైస్ చైర్మన్ జూపల్లి జగపతిరావు మాట్లాడుతూ, పాఠశాల ఏర్పాటు జరగడం చేరిన విద్యార్థులంతా మంచిగా విద్యనుభ్యసించడం ఇతర ప్రాంతాల్లోని విద్యార్థులంతా ఈ పాఠశాలలో చేరడానికి ఉత్సాహం చూపుతూ అడ్మిషన్లు తీసుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన కపిల్ దేవ్ సజ్జనార్ తో పాటు ఇతర ప్రముఖులను పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కనీసం ఇద్దరు ముగ్గురు చొప్పున దత్తతకు తీసుకొని వారి విద్యాభ్యాసానికి ఖర్చులను స్కాలర్షిప్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారి తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# మన్సూర్ అలీ ఖాన్ అతని అనుచరులపై

## కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహీం షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నేత ఫరూక్ నగర్ సీఎస్కే విల్లాస్ కు చెందిన మహమ్మద్ ఇబ్రహీం, ఫరూక్ నగర్ కు చెందిన మన్సూర్ అలీ ఖాన్ అతని అనుచరులపై స్థానిక పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఆయన చేసిన లిఖితపూర్వక ఫిర్యాదు ప్రకారం ఫరూక్ నగర్ లోని సర్వే నెంబర్ 10 అదేవిధంగా 11 ప్రక్కనగల ప్రభుత్వ భూమిని ఫరూక్ నగర్ కు చెందిన మన్సూర్ అలీ ఖాన్ ఆక్రమించుకుని ప్లాట్లుగా చేసి అమ్ముతున్నాడు అనే విషయం గ్రహించి స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేయగా, అనంతరం ఎమ్మార్వో స్థల పరిశీలనకు వచ్చి అట్టి విషయాన్ని పరిశీలించి వెళ్ళగా ఆ మరుసటి రోజు మన్సూర్ అలీ ఖాన్ అతని అనుచరులైన ఆసిఫ్,ఖాలేద్ మరి కొంతమంది అనుచరులతో కలిసి వచ్చి కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహీం ను నోటికి వచ్చినట్లు బూతు మాటలతో తిడుతూ,మా పనులకు అడ్డం వస్తే నిన్ను చంపేస్తామని బెదిరించినట్లు,ఇదే విషయాన్ని నేను కొంతమంది మీడియా మిత్రులకు వివరించి స్థానిక సోషల్ మీడియాలో పెట్టించగా మన్సూర్ అలీ ఖాన్ ఆ మీడియా మిత్రులకు ఫోన్ చేసి గ్రూపులలో ఎలా వేస్తారు,వాటిని గ్రూపులో నుండి తీసివేయండి,లేకుంటే మీపైన పోలీస్ కేసులు వేస్తానంటూ బెదిరిస్తున్నాడని తెలిపారు. ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసింది నేను,మీడియాకు తెలిపింది నేను అది వదిలేసి మీడియా మిత్రులను బెదిరించడం ఏంటని, వాస్తవాలు రాయడం వారు చేసిన తప్పా అని మహమ్మద్ ఇబ్రహీం ఆవేదన వ్యక్తం చేశారు. మన్సూర్ అలీ ఖాన్ అతని అనుచరుల నుండి తనకు ప్రాణాపాయం ఉన్నట్టు తనకు ఏమైనా జరిగితే పూర్తిగా వారిదే బాధ్యత అని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆరోపణలు వస్తే ఎలాంటి తప్పు చేయని వారైతే వాటిని నిరూపించుకోవాలి గాని,పోలీసు కేసులు వేస్తాననడం ఎంతవరకు సమంజసం అని మహమ్మద్ ఇబ్రహీం ప్రశ్నించారు. ఇదే విషయాన్ని షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణకు కూడా వివరించినట్లు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ను మర్యాదపూర్వకంగా కలసిన సత్తుపల్లి రూరల్ బీజేపీ నేతలు



**సత్తుపల్లి/జూలై29ప్రజావినికిడి:** తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుని మొట్టమొదటిసారిగా ఖమ్మం జిల్లాకు వచ్చినా సందర్భంగా మంగళవారంవారిని మర్యాదపూర్వకంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరావు తో సత్తుపల్లి మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ మరియు సత్తుపల్లి రూరల్ మండల టీం మరియు జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా నాయుడు రాఘవరావు , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చీకటి వసంతరావు కలిసి స్వాగతం పలికారు.

## వాటర్ షెడ్ నిర్మాణ పనులను పరిశీలించిన పిడి



**రాయపర్తి/జూలై29ప్రజావినికిడి:** మండలంలోని వివిధ గ్రామాలలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం భాగంగా చేపట్టిన వాటర్ షెడ్ నిర్మాణ పనులను మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని కౌసల్యాదేవి పరిశీలించారు. అనంతరం బురహన్ పల్లి లో పశువుల పాక,కాట్రపల్లి లో పారమ్ పాండ్, చెక్ డాం,కొండూరు లో ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ప్లాంటేషన్ మేనేజర్ రమేష్ ,ఈ సి ప్రవీణ్,టి ఏ లు కిషన్ రెడ్డి,సందీప్, పంచాయతీ కార్యదర్శులు అంబేద్కర్,రాజు,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కెంచ చైతన్యకు మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు

## తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తుల అభినందనలు



**చెన్నారావుపేట/జూలై29ప్రజావినికిడి:**
చెన్నారావు పేట మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కెంచ చైతన్యను మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డుకు ఎంపిక చేసినట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ మంగళవారం తెలిపారు. చైతన్య ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం లక్ష్మీపురంలోని ఎంపీపీఎస్ లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. చైతన్య తను పనిచేసే పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవడం, ఐదో తరగతిలో గురుకులంలో సీట్లు వచ్చేలా విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించడం, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతోపాటు ఆమె చేస్తున్న సామాజిక సేవలను గుర్తిస్తూ చైతన్యకు మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు అందజేసినట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. కాగా ఆగస్టు 30న హైదరాబాద్ లో జరిగే జరిగే సమావేశంలో చైతన్యకు అవార్డు ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చైతన్య జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక కావడంపై తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు నేలకొండపల్లి ఏఎంసీ యార్డులో రేషన్ కార్డుల పంపిణీ

## - ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**నేలకొండపల్లి/జూలై29ప్రజావినికిడి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నేడు(బుధవారం) నేలకొండపల్లి మండలం ఏఎంసీ యార్డులో మధ్యాహ్నం 03గంటలకు నిర్వహించనున్నారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరుకానున్నారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కావున మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రేషన్ కార్డు లబ్ధిదారులందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# షాద్ నగర్ పట్టణంలో ఘనంగా నాగపంచమి వేడుకలు

## పోచమ్మ దేవాలయంలో నాగుల పుట్టపై పాలు పోయడానికి బారులు తిరిగిన మహిళా భక్తులు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పట్టణంలో మహిళా భక్తులందరూ నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరుపుతున్నారు. నాగుల పంచమి సందర్భంగా పట్టణంలో భక్తి పారవశ్యం సంతరించుకుంది. శ్రావణ శుక్రవారం తో మొదలైన శ్రావణమాసం నాగుల చవితితో మహిళా భక్తులు ఉపవాసం ఉండి ఈరోజు నాగ పంచమి సందర్భంగా పరిగి రోడ్డు లోని పోచమ్మ దేవాలయానికి తరలివెళ్లి బారులు తీరి దేవాలయంలో గల నాగుల పుట్టపై, నాగుల విగ్రహాలపై పాలు పోసి తమ కుటుంబాలను చల్లగా చూడాలని,తమ కోర్కెలను నెరవేర్చాలని నాగదేవతలను వేడుకున్నారు. హిందూ సంప్రదాయం ప్రకారం తెలంగాణలో నాగుల పంచమితో ఈ సంవత్సరం పండుగలు ప్రారంభం కానున్న విశేష సందర్భంగా పట్టణానికి చెందిన మహిళా భక్తులు నిన్న చవితి సందర్భంగా ఉపవాసం ఉండి ఈరోజు నాగుల పంచమిని పురస్కరించుకొని బ్రహ్మ ముహూర్తం వేళ తమ తమ గృహాలలో పూజాదికాలు నిర్వహించుకుని పోచమ్మ దేవాలయం కు చేరుకొని అమ్మలగన్న అమ్మ ఆదిపరాశక్తి గ్రామదేవత రూపంలో కొలువైయున్న పోచమ్మ దేవతకు పసుపు కుంకుమలు, కొత్త బట్టలను సారెగా సమర్పించి,ధూప దీప నైవేద్యాలతో అమ్మవారిని కొలిచి తమ మనసులోని కోరికలను నెరవేర్చమని నారీకేళాలు సమర్పించి,తమ మొక్కులు నెరవేర్చాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం అక్కడే ఉన్న నాగుల పుట్టపై, నాగదేవతల విగ్రహాలపై పాలతో అభిషేకం చేసి,శివుని మెడలో కంఠాభరణం,శ్రీ మహావిష్ణువుకు పాన్పు అయిన ఆదిశేషునికి అత్యంత భక్తిశ్రద్ధలతో విశేషమైన పూజలు చేసి తమ కుటుంబాలు చల్లగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆ నాగేంద్రుని కోరుకున్నారు.

# రైతులకు యూరియా ఎరువుల పంపిణీ

**హాజరైన వ్యవసాయ అధికారులు**

**ఆగ్రో రైతు సేవ కేంద్రం-2,షాద్ నగర్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ.**

**పిఎసిఎస్ లో 676 బస్తాలు,ఆగ్రో రైతు సేవా కేంద్రం-2లో 220 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు అధికారుల వెల్లడి**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫరూఖ్‌నగర్ మండలంలో రైతులకు యూరియా ఎరువుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. షాద్‌నగర్‌లోని ఆదర్శ్ రైతు సేవా కేంద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి నిశాంత్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హాజరై రైతులకు కూపన్‌లు జారీ చేయడం ద్వారా యూరియా పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రైతులకు సకాలంలో ఎరువులను అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. పిఎసిఎస్ లో 676 బస్తాలు,ఆగ్రో రైతు సేవా కేంద్రం-2లో 220 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ పంపిణీ కార్యక్రమం ద్వారా యూరియా కొరతను నివారించి, రైతులు తమ పంటలను సమృద్ధిగా పండించుకోవడానికి వీలవుతుందని అధికారులు పేర్కొన్నారు. మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి,తమకు అవసరమైన యూరియా ఎరువులను పొందారు. వ్యవసాయ పనులకు యూరియా అత్యవసరం కావడంతో,ఈ పంపిణీ కార్యక్రమం రైతులకు ఎంతగానో తోడ్పడిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి తేజ,ఆదర్శ రైతు సేవా కేంద్రం,పిఎసిఎస్ నిర్వాహకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గరుడ పంచమి వేడుకలు

**వేడుకలకు హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో వేడుకలు**

**వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,బిజెపి నాయకులు అందె బాబయ్య,నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ తదితర కాంగ్రెస్ శ్రేణులు తదితరులు**

**ప్రజావినికిడి,(షాద్‌నగర్):** పట్టణానికి ముఖద్వారంగా ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో గరుధ పంచమి ఉత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఏకశిలా విగ్రహం లోగా ఉన్న గరుధ,హనుమాన్ విగ్రహాలకు అభిషేకం చేసి,పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే,టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబయ్య,శ్రీ వర్ధన్ రెడ్డి తదితరులు ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సత్కరించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలను అందరి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు బాల్‌రాజ్‌గుప్తా, వెంకటసాయిశ్వర్‌రెడ్డి,



తదితరులు పాల్గొన్నారు.

గరుడ పంచమిసందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నేతలు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,నేతలు చెంది తిరుపతి రెడ్డి,అగ్గనూర్ బస్వ%శీ%,రఘు నాయక్,ప్రతాప్ రెడ్డి, సాయిఈశ్వర్ రెడ్డి,ఒగ్గు కిషోర్,కుమార్ గౌడ్,రాం భూపాల్, జాంగారి రవి, మురళీమోహన్(అప్పి)రాజేందర్ రెడ్డి, రవి కుమార్,శ్రీనివాస్ యాదవ్,వాసు,పలబట్ల బలరాజ్,గజావాడ నర్సింలు,బండారి రమేష్,శంకర్, జగన్,యదయ్య,మల్లా రెడ్డి,పురుషోత్తం రెడ్డి,కృష్ణ



రెడ్డి,సందీప్ గౌడ్,రాజు మంగ అశోక్,ఖదీర్,ముబారక్ అలీ ఖాన్,శేఖర్ గౌడ్,జయ ప్రకాశ్, కిషోర్ యాదవ్,దిలీప్,జగదీశ్,గంగమోని సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను, బిజెపి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**అందెల శ్రీరాముల యాదవ్.."పాపా రావు" జిల్లా సంస్థాగత ఎన్నికల ప్రభారీ..**







**ప్రజావినికిడి,(కొత్తూరు):** మండలంలో మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్థానిక సంస్థాగత ఎన్నికల కార్యశాల సమావేశానికి ముఖ్య అతిథులు గా స్థానిక సంస్థాగత ఎన్నికల జిల్లా ప్రభారీ పాపా రావు,జిల్లా కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య పాల్గొని,కార్యకర్తలను దిశానిర్దేశం చేసారు. వారితో పాటు అముడా పురం నర్సింహా గౌడ్,నర్సింహా రెడ్డి,మంగళి రమేష్,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాపా రావు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను,వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని అన్నారు. అదేవిదంగా దేశంలోని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని,స్థానికంగా పార్టీ ని బలోపేతం చేసుకోవాలని సూచించారు. దేశం లో మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత అనేక రంగాలలో భారత్ అభివృద్ధి చెందిందని,అదేవిదంగా రైతుల కోసం కేంద్రం అనేక పథకాలు అమల్లోకి తెచ్చిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రం లో బీఆర్ఎస్ కు స్థానం లేదని,కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బిజెపి తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని అన్నారు. కాబట్టి అందరూ కలిసికట్టుగా పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు.

అదేవిదంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ,స్థానికంగా గ్రామాలలో ఉన్న సమస్యలపై ప్రశ్నించాలని,కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని అన్నారు. రైతులను, మహిళలను, యువతను, విద్యార్థులను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ బీఆర్ఎస్ అని అన్నారు.

ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య మాట్లాడుతూ,70 ఏళ్ళు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను దోచుకున్నదని అదేవిదంగా పదేళ్ళు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలను పూర్తిగా మభ్యపెట్టారని అన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మోడీ నాయకత్వం లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అదేవిదంగా అణగారిన వర్గాల ప్రజలను బిజెపి అక్కున చేర్చుకుందని అన్నారు. గ్రామాలలో సంపూర్ణ అభివృద్ధి జరగాలంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాణిక్యం,జొల్లు కుమార్,విక్రమ్ రెడ్డి,బావండ్ల మంజుల, మల్లారెడ్డి,వనం శ్రీనివాస్,గొడుగు గణేష్,నర్సింలు, శేఖర్ యాదవ్,హన్మంత్ నాయక్,రాఘవేందర్, విద్య,గోగుల గోపాల్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# చిన్న వయసులోనే వెంటాడుతున్న వ్యాధులు..

**జూలై29ప్రజావినికిడి:** మండల వ్యాప్తంగా 18:35 ఏళ్ల మధ్య వయసు వారు చాలామంది ఉన్నారు. కానీ వారు ఎక్కువగా సమయం శారవాణిలో గడుపుతున్నారు. అర్ధరాత్రి వరకు చాటింగ్ లు మెసేజ్ లు రిలాక్స్ తో కాలం తెల్లదీస్తూ నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. ఉదయం 9 తర్వాత లేవడం సమయం లేదని కళాశాలలు ఉద్యోగాలకు వెళ్తుండడంతో శ్రమ అనేదే లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు తగ్గట్లు స్వేద%శీ% చిందించాలి. ఉదయం సాయంత్రం కనీసం ఒక గంట అయినా వ్యాయామం చేయాలి ఆటలు ఆడాలి వీలు దొరికితే జిమ్ లకు వెళ్లి కసరత్తు చేయాలి క్యాలరీలు కలిగిస్తేనే ఆరోగ్యం దరి చేరుతుంది. కానీ అనంతగిరి మండల యువత మైదానాలు జిమ్ములకు దూరంగా ఉంటున్నారు. అందుకే చిన్న వయసులోనే రక్తపోటు మధుమేహం గుండె సంబంధిత రోగాల బారిన పడుతున్నారు. దీనిక%శీ%తటికి కారణం ఒంటికి పని చెప్పకపోవడమే చాలామంది యువకులు శరీరక శ్రమకు దూరమవుతున్నారు. పది అడుగులేస్తే ఆయాసం వస్తోంది కిలోమీటర్ నడవాలంటే గగనమే పది కిలోల బరువు ఎత్తాలంటే తంటాలు పడుతున్నారు. సరైన వ్యాయమం జబ్బుల భార్యన పడడమే కాకుండా మానసికంగా కృంగిపోతున్నారు. ఆరోగ్యవంతులుగా ఉండాలంటే కసరత్తులు చేయాలి అప్పుడే నిండు నూరేళ్ల జీవితానికి బాటలు పడతాయి.



# ఒక్క సంతకంతో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు: మంత్రి సురేఖ

హైదరాబాద్: **జూలై29ప్రజావినికిడి**



చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దేశంలోనే తొలిసారిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కే అరుదైన అవకాశం ఒక్క సంతకం దూరంలో ఉందని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రపతి బిసి బిల్లుపై సంతకం చేసేలా విజ్ఞప్తి చేసేందుకు బీసీ బిడ్డలరా కదలి రావాలని ఆమె పిలుపు నిచ్చారు. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి విధిగా హాజరు కావాలని మంగళవారం మంత్రి తన ఎక్స్ ఖాతా వేదికగా ట్వీట్ చేశారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధించేందుకు గాను బిసి బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేయాలని ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించిన సంగతి తెలిసిందే. బిసిల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు ఇండియా కూటమి ఎంపీలంతా హాజరవుతారని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులందరితో ఆగస్టు 6న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించి, జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. దాదాపు 200 మంది ప్రతినిధులతో రాష్ట్రపతిని కలిసి బిల్లు ఆమోదం కోరుతూ తర్వాతి రోజు వీరంతా వినతి పత్రం అందించనున్నారు. రాష్ట్రపతి అపాయింట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మంత్రి సురేఖ వెల్లడించారు.

# ఆలస్యంగా వచ్చిన ఉత్తమ్ అలిగి వెళ్లిపోయిన కోమటిరెడ్డి

హైదరాబాద్:



**జూలై29ప్రజావినికిడి:** బేగంపేట ఎయిర్ పోర్టుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమయానికి రాకపోవడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. బేగంపేట ఎయిర్‌పోర్టుకు ఉత్తమ్ ఆలస్యంగా రావడంతో మంత్రి కోమటి రెడ్డి అలిగి వెళ్లిపోయారు. కోమటిరెడ్డి లేకుండానే బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి నాగార్జునసాగర్‌కు మంత్రులు ఉత్తమ్, లక్ష్మణ్ బయల్దేరారు. నాగార్జున సాగర్ కు భారీగా వరద ప్రవాహం రావడంతో జలాశయం నిండుకుండలా మారింది. సాగర్ క్రస్ట్ గేట్లను మంత్రులు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.

# జర్నలిస్టు కారు ధ్వంసం కేసులో నిందితులను గుర్తించండి..

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష,కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, నరేశ్..**

**షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణను కలుసుకున్న షాద్ నగర్ జర్నలిస్టులు..**

**తప్పకుండా న్యాయం చేస్తామని స్పష్టం చేసిన ఎసిపి లక్ష్మీనారాయణ..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాషా (కేపీ) కారును అర్ధరాత్రి ధ్వంసం చేసిన కేసులో నిందితులను గుర్తించాలని మీడియాపై జరుగుతున్న దాడులను అరికట్టాలని షాద్ నగర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. లక్ష్మీనారాయణను కోరారు. మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఎసిపిని కలుసుకొని వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టు కేపీ కారు ధ్వంసం ఘటనపై రోజురోజుకు ఆయా రాజకీయ పార్టీలు, ఇతర ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని విచారణ త్వరగా సజావుగా చేపట్టి నిందితులను గుర్తించాలని ఎసిపి దృష్టికి తెచ్చారు. మీడియాపై పథకం ప్రకారం దాడులు నిర్వహించేందుకు కొందరు కుట్ర చేస్తున్నారని వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకొని మీడియా స్వేచ్ఛను కాపాడాలని ఏసిపిని కోరారు. ఈ సంఘటనపై అనేక అనుమానాలు ఉన్నాయని కొంతమంది కేసు పక్కదారి పడుతుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అసలు వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దాడి ఎవరు చేశారు ఎందుకు చేశారు. చట్ట ప్రకారంగా ప్రజలకు వివరించి ఈ సంఘటనకు బాదులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు ఏసీపిని కోరారు. జర్నలిస్ట్ కేపీపై జరిగిన దాడిని కొన్ని రాజకీయ పార్టీలు కూడా తమకు అనువుగా మలుసుకొని




రాజకీయం చేయాలని కొందరు చూస్తున్నారని వాస్తవాలు వెలుగు చూస్తే ఈ కేసు లో బాధితులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. విచారణ జరుగుతుంది.. న్యాయం చేస్తాం.. ఎసిపి లక్ష్మీనారాయణ జర్నలిస్ట్ కేపీ కేసు విచారణలో ఉందని సీఐ విజయ్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది అన్ని సాక్షాధారాలు సేకరిస్తున్నారని తప్పకుండా నిందితులను గుర్తిస్తామని ఏసిపి లక్ష్మీనారాయణ మీడియా ప్రతినిధులకు స్పష్టం చేశారు. వినతి పత్రం స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ,కేసు విచారణలో ఉందని వాస్తవాలు తెలుసుకుంటున్నామని పూర్తి సాక్షాదారాలతో ఈ కేసును పరిశోధించి బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు మీడియాపై దాడులు జరగకుండా పోలీసులు రక్షణ కల్పిస్తారని ఇందులో ఎలాంటి సందేహం లేదని లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. పోలీసులు చేపడుతున్న విచారణకు అందరు సహకరించాల్సిన అవసరం ఉందని లక్ష్మీనారాయణ తెలిపారు. త్వరలోనే నిందితులను గుర్తిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సంజీవ్ కుమార్,లక్కాకుల రమేష్ కుమార్ మన్సూర్ అలీ ఖాన్ , నరసింహ రెడ్డి,మహా టీవీ మోయిజ్,ప్రైమ్ నైన్ ఆంజనేయులు,బిఆర్కె న్యూస్ చందు,మోయిజ్,ఇక్బాల్,కాలేద,ఆర్ టి వి సాయినాథ్ రెడ్డి,రాజ్ న్యూస్ రాకేష్,జ్యోతి మహేష్,పోలీస్ నిఘా కృష్ణ,ఎస్ బి బాలు, రవి,మల్లేష్,దర్శనం శంకర్,మేఘా శ్రీహరి,గిరిబాబు,బూర్గుల రమేష్ ,జగన్,కలిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పులుల సంరక్షణతోనే జీవ వైవిధ్యం !

అమరావతి, **జూలై29ప్రజావినికిడి**

దేశంలో పర్యావరణంపై ఆసక్తి, శ్రద్ధ లేకుండా పోతోంది. మానవజాతి పెరుగుతున్నా కొద్దీ పక్కనున్న ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారు. అడవులను నరికివేస్తూనే..అడవుల్లోని జంతుజాలాన్ని కూడా ఉనికి లేకుండా చేస్తున్నారు. దీంతో ఇప్పటికే అనేక జంతుజాతులు నశించాయి. మనం బతికితే చాలు...మిగతా ఏమయితే ఏమిటన్న ధోరణి ప్రబలింది. ఈ క్రమంలో అడవుల విధ్వంసంతో జంతుజాలం నశిచింది. ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులులను వేటాడడం లాంటి పలు కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట 29 జులై రోజున 'అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ డే' పాటించడం ఆనవాయితీగా మారింది.

2010 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. పులులను కాపాడుకోవడం, వాటి ఆవాసాలను సంరక్షించుకోవడం, అక్రమ వేటలను మానుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడే ప్రాధాన్యాన్ని వివరించడం, టైగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం, టైగర్ రిజర్వులను నియంత్రించడం లాంటి అంశాల్లో సామాన్య జనాలకు అవగాహన కల్పించడానికి ఈ వేదికలను ఉపయోగించుకోవాలి. పిల్లుల జాతిలో అతి పెద్ద జంతువుగా పులికి పేరుంది. 2025 అంతర్జాతీయపులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణ బాధ్యతలను వివరించడం జరుగుతుంది. ఇటీవల ఆదిలాబాద్ కవ్వాల్ రక్షణకు జివో 49ని తెలంగాణ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. కానీ అందరూ ఒక్కటై దానిని అమలు చేయకుండా పక్కన పెట్టేయించారు. ఇది అమలు చేయడం ద్వారా పులుల సంరక్షణకు ప్రభుత్వం పూనుకుంది. కానీ గిరిజనుల జీవనానికి ఇది అడ్డంకిగా మారిందన్న ఆందోళనతో పులుల రిజర్వ్ ఫారెస్ట్ రోణ పక్కకు పోయింది. నిజానికి ఇది ప్రజల్లో అవగాహన లేమి కారణంగా జరుగుతున్నదని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. జీవవైవిధ్యం కాపాడటంలో పులులదే కీలక పాత్ర. వాటికి తెలియకుండానే అడవిని రక్షిస్తుంటాయి. మొక్కలను తినే జీవ జాతులను పులులు చంపి తినకపోతే అడవి అనేదే మిగలదు. అంటే...సాధు జంతువులను వేటాడుతూ...పులులు ఎకో సిస్టమ్‌ను బ్యాలెన్స్ చేస్తూ ఉంటాయి. అయితే రానురాను అడువులు ధ్వంసం అవుతుండటం వల్ల వీటి సంఖ్య తగ్గిపోతోంది. అవి మనుగడ సాగించేందుకు అవసరమైన అనుకూల వాతావరణం ఉండటం లేదు. క్రమంగా ఇవి అంతరించి పోయే ప్రమాదముందని గుర్తించిన ప్రపంచ దేశాలు, ఏటా జులై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టు-పక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువులుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి ఉండాలి. అందుకే ఈ లెక్కన ఇప్పుడున్న పరిస్థితుల్లో పులులు. మనుగడ సాగించాలంటే...ఒక్కో పులికి 25 వేల ఎకరాల అడవిని కాపాడుకోవాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. పులి తన ప్రాణాలు కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతుంది. మూడేళ్ల వయసు రాగానే మగ పులి సొంత సామ్రాజ్యాన్ని ఏర్పాటు- చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అయితే అడవులు అంతరించడం. అడవుల్లో నీటి కుంటలు లేకపోవడం వల్ల అవి ఊళ్లలోకి రావాల్సి వస్తోంది. నగరాలు పెరగడం, గ్లోబలైజేషన్ ప్రభావంతో రానురానూ అడవులు తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం 93 శాతం పులులు



కేవలం అడవుల నరికివేత వల్ల అంతరించిపోతున్నాయని ఓ అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం కేవలం ఆరు జాతుల పులులు మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. అనేక టైగర్ జాతులు పూర్తిగా అంతరించి పోయాయి. 2014 వరల్డ్ వైడ్ ఫండ్ లెక్కల ప్రకారం వందేళ్ల క్రితం సుమారు లక్ష పులులు ఉండేవి. కాని ఇప్పుడు వాటి సంఖ్య చాలా తగ్గిపోయిందని వరల్డ్ వైడ్ ఫండ్ ప్రతినిధులు చెబుతున్నారు. పులుల సంఖ్య పెరగడం ద్వారా ఎకో సిస్టమ్ లో మంచి మార్పులు రావడమే కాకుండా, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. పులులు అంతరిపోవడానికి వేట, వాతావరణ మార్పులతోపాటు, పులులకు షెల్టర్ లేకపోవడం ముఖ్యమైన కారణాలు. అంతేకాకుండా పులి చర్మం, గోళ్లకు డిమాండ్ ఎక్కువ. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పులుల గోళ్లు, పళ్లు,మీసాలను ఉపయోగిస్తారు. వాటి కోసం ఎక్కువ ధర చెల్లిస్తారు. అందుకే పులుల వేట, స్మగ్లింగ్ కూడా ఎక్కువైంది. దీంతో కేవలం పులులు మాత్రమే కాదు. ఇతర జీవులు కూడా మెల్లగా అంతరిస్తున్నాయి. కేవలం అడవుల్ని నరకడం వల్లనే దాదాపు 93 శాతం వాటి ఆవాసాల్ని కోల్పోతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. పులుల్ని, ఇతర జీవరాశులని సంరక్షించుకోవాలంటే.. అడవులు పెంచడం ఒక్కటే మార్గమని అర్థం అవుతోంది. అడవులు పెంచడం ద్వారా జంతువుల సంఖ్య పెరగడమే కాక పర్యావరణ సమతుల్యం కూడా దెబ్బ తినకుండా ఉంటుంది. వాతావరణ మార్పులు కూడా జంతువులు అంతరించ డానికి కారణం కాబట్టి వాతావరణ మార్పులకు కారణమయ్యే ప్లాస్టిక్, కాలుష్యాన్ని కూడా తగ్గించాల్సిన అవసరం ఏర్పడింది. మనదేశంలో పులి జాతీయ జంతువు కాబట్టి కొంతవరకైనా పులుల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా మేలుకోకపోతే ఉన్న నాలుగు జాతులు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని గత కొన్నేళ్ల నుంచి -టైగర్ ట్రాకర్స్ వ్యవస్థను బలపరిచారు. ప్రపంచం మొత్తం మీద ఉన్న పులుల సంఖ్యలో సగానికి పైగా మనదేశంలోనే ఉన్నాయి. పులులను కాపాడుకోవల్సిన అవసరాన్ని మనదేశం ఎప్పుడో గుర్తించింది. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించి, తర్వాతి ఏడాది నుంచే ప్రాజెక్ట్ -టైగర్ ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చినా వాటి అంతం ఆగడం లేదు. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు- చేశారు. పులుల సంరక్షణ గురించి ప్రజల్ని చైతన్యవంతం చేయడం కోసం ఇండియన్ రైల్వే.. టైగర్ ఎక్స్ ప్రెస్ పేరుతో టూరిస్ట్ రైలు సేవలను కూడా ప్రారంభించింది. ఇందులో బాంధవగడ నేషనల్ పార్క్, కన్హా నేషనల్ పార్కులో సఫారీకి తీసుకెళ్తారు.ప్రపంచ పులుల్లో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల జనాభా వృద్ధి రేటు- 6.1 శాతంగా నమోదు అవుతున్నది. శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులులు నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తుండటంతో అవి మానవ ఆవాసాల్లోకి రావడం జరుగుతోంది.పులుల్లో చాలా అరుదైన జాతి రాయల్ బెంగాల్ -టైగర్.. దీన్ని పెద్ద పులి అంటారు. ఇది మన దేశం లో తప్ప ఇంకెక్కడా కనిపించదు. బెంగాల్ టైగర్ గాండ్రింపు సుమారు రెండు కిలోమీటర్ల వరకు వినిపిస్తుంది. ఇవి రోజుకు దాదాపు 21 కిలోల మాంసాన్ని తింటాయి. పులులు అడవిలో వాటి సరిహద్దులను అవే ఏర్పాటు- చేసుకుంటాయి. ఆ సరిహద్దులకు లోపల వున్న ప్రాంతమంతా వాటి సామ్రాజ్యమే. ఆ సరిహద్దులు దాటి ఏ ఇతర జంతువులు ప్రవేశించినా వాటికి మరణమే. ప్రతి రెండేళ్లకోసారి ఒక్కో ఆడ పులి రెండు నుంచి నాలుగు పిల్లల్ని పెడుతుంది. పులులు పుట్టిన 18 నెలల నుంచే వేటాడటం మొదలు పెడతాయి. ఇలా పులలను రక్షిస్తేనే అడవులు పెరుగుతాయి. జీవవైవిధ్యం పెరుగుతుందని గుర్తించాలి.

# ఎపిలో ఇక రేషన్ మరింత స్మార్ట్

## క్యూఆర్ కోడ్‌తో చిన్నిసైజులో కార్డులు

## ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ కార్డులు పంపిణీ

## రేషన్ పంపిణీలో ఇక మరింత పారదర్శకత

## మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి




అమరావతి, **జూలై29ప్రజావినికిడి**

రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నట్లు- ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అక్రమాలకు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్‌తో ఈ కార్డులను రూపొందించినట్లు- తెలిపారు. మంగళవారం మీడియాతో మంత్రి మాట్లాడారు. కొత్తగా 9లక్షల మందికిపైగా రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలోని 29,796 రేషన్ షాపుల్లో ప్రతినెలా 1 నుంచి 15 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్యం 12 వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 వరకు రేషన్ సరఫరా చేస్తున్నాం. ఐదేళ్లలోపు, 80 ఏళ్లు దాటిన వారికి ఈకేవైసీ అక్కర్లేదని మంత్రి నాదెండ్ల తెలిపారు. జాతీయ ఆహర భద్రతా చట్టం ప్రకారం కేందప్రభుత్వ సాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్ కార్డులని పంపిణీ చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 60శాతం, ఏపీ ప్రభుత్వం 40శాతం కార్డులను భరిస్తున్నాయని వెల్లడించారు. 4.72 శాతం రేషన్ కార్డు దరఖాస్తులు తిరస్కరించామని చెప్పుకొచ్చారు. ఏపీ వ్యాప్తంగా రేషన్ కార్డుల సంఖ్య కోటి 40 లక్షల 96వేల 86 మందికి కార్డులు ఉన్నాయని వివరించారు. పాత విధానాన్ని మార్చి స్మార్ట్ రేషన్ కార్డులు ఇచ్చేందుకు డిజిటలైజ్ చేశామని వెల్లడించారు. ఈ కార్డులపై ఎక్కడ కూడా నాయకుల ఫొటోలు ఉండకూడదని డిజైన్ చేశామని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫొటోలు మాత్రమే రేషన్ కార్డులో ఉంటాయని.. వీటిని డెబిట్, క్రెడిట్ కార్డు సైజుల్లో ఇవ్వబోతున్నామని ప్రకటించారు. కుటుంబ సభ్యుల వివరాలు, కార్డునెంబర్ బాగా కనిపించేలా రూపొందించామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్ ద్వారా ట్రాన్సెక్షన్ జరిగిన వెంటనే సెంట్రల్ ఆఫీసులో తెలుస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్డులు అన్ని ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. ఆగస్టు 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ ఈ కార్డులు అందిస్తామని ప్రకటించారు. జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇస్తారని, రాష్ట్రస్థాయిలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఈ కార్డులు పంపిణీ చేస్తారని వెల్లడించారు. 94శాతం మందికి ఈ కేవైసీ చేశామని తెలిపారు. 65 సంవత్సరాల దాటిన వృద్ధులకు ప్రతి నెల 26వ తేదీ నుంచి 30వ తేదీ మధ్య సరుకులు హోం డెలివరీ చేస్తామని వెల్లడించారు. ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలో మినహా అన్నిచోట్ల పంపిణీ బాగానే జరుగుతోందని చెప్పుకొచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న ఇబ్బందులను స్వయంగా తామే వెళ్లి పరిష్కరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దీపం పథకంలో ఎలాంటి లోపం లేకుండా మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతి వారం సమీక్షలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. రెండో విడతలో దీపం పథకంలో ఈరోజు వరకూ 93లక్షల 86వేల మందికి దీపం పథకం డెలివరీలు పంపిణీ చేశామని తెలిపారు. దీపం-2 పథకాన్ని లబ్ధిదారులు ఈ నెల 31వ తేదీ లోపు వినియోగించుకోవాలని సూచించారు. ఇకపై డైరెక్ట్‌గా వినియోగదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడానికి 4281 మంది లబ్ధిదారులకు పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా డిజిటల్ వ్యాలెట్ ఇస్తామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ దీపం పథకాన్ని 30శాతం మంది ఉపయోగించుకున్నారని గుర్తుచేశారు. 2580 మంది లబ్ధిదారులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

దీపం పథకంలో 86వేల మంది లబ్ధిదారుల అకౌంట్లు- సక్రమంగా లేకపోవడంతో వారికి డబ్బులు పడలేదని.. వారి వివరాలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకూ 4516 ట్రాన్సెక్షన్‌లు మాత్రమే ఫెయిల్ అయ్యాయని తెలిపారు. వేర్వేరు బ్యాంకు అకౌంట్లు-, ఫోన్ నెంబర్‌లు వేరే ఉండటంతో డబ్బులు పడలేదని చెప్పుకొచ్చారు. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ కింద గ్యాస్ ఏజెన్సీకి మాత్రమే ఆ కూపన్ చెల్లుతుందని... దీంతో వ్యాలెట్‌లోని పైసలు వేరే అవసరాలకు వాడటానికి వీలుండదని స్పష్టం చేశారు. 86 వేల మంది లబ్ధిదారులని గుర్తించడం చాలా కష్టం అయిందని... అయితే అర్హత ఉన్నవారికి నూటికి నూరుశాతం అందజేస్తామని హామీ ఇచ్చారు. చివరి నిమిషంలో గ్యాస్ బుకింగ్ చేసుకోవడం వల్ల కూడా డబ్బులు పడే అవకాశం లేదని... కాబట్టి ముందే బుక్ చేసుకోవాలని సూచించారు. ఏపీలో అన్ని సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు ఓ అర్హతగా ఉందని తెలిపారు. ప్రస్తుతం డెత్ కేసుల వరకే ఇప్పుడు తొలగిస్తున్నామని.. ఇప్పటి వరకూ ఏపీలో 3 లక్షల 56 మంది వరకూ డెత్ కేసులుగా గుర్తించి వాటిని తొలగించామని వివరించారు. వలంటరీగా కార్డులు సరెండర్ చేయమని అడగటంతో 12 నుంచి 13 వందల మంది ముందుకు వచ్చారని పేర్కొన్నారు. అసెంబ్లీ పిటిషన్‌ల కమిటీ- ఇచ్చిన సిఫార్సులని కమిషనర్ తన దృష్టికి తీసుకువచ్చారని... ఈ విషయంపైనా ఆలోచిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కాబట్టే హరిహర వీరమల్లు సినిమాను తాము ప్రమోట్ చేస్తామని.. అది తమ బాధ్యత అని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. తమ సినిమాలను తాము ప్రమోట్ చేయకుండా.. వారి సినిమాలను ప్రమోట్ చేస్తామా అని ప్రశ్నించారు. సినిమాకు ప్రమోషన్ చేస్తే తప్పేంటని నిలదీశారు. తమ సినిమాని తాము ప్రమోషన్ చేసుకుంటామని స్పష్టం చేశారు. సినిమా ప్రమోషన్‌కి మంత్రుల స్థాయి అనేది అనవసరమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష


## రద్దయ్యిందన్న వార్తలను ఖండించిన కేంద్రం



న్యూఢిల్లీ,, **జూలై29ప్రజావినికిడి**

కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దయ్యిందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. అవన్నీ అవాస్తవమని పేర్కొన్నాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదని మంగళవారం వెల్లడించాయి. నిమిష ఉరిశిక్షను రద్దు చేస్తూ యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ మత ప్రబోధకుడు కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం సోమవారం రాత్రి ప్రకటించింది. అక్కడ జరిగిన ఉన్నత స్థాయి భేటీలో ఉరిశిక్షణ రద్దు నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. దీనిపై భారత విదేశాంగ శాఖ వర్గాలు తాజాగా స్పందించాయి. నిమిష మరణశిక్ష రద్దు చేశారంటూ కొంత మంది వ్యక్తులు నుంచి వచ్చిన సమాచారం అవాస్తవమని వెల్లడించాయి. ఈ విషయంపై తమకు యెమెన్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొన్నాయి.యెమెన్ జాతీయుడు మహద్ హత్యకేసులో నిమిష ప్రియకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. మహద్‌తో కలిసి ఆమె వ్యాపారం చేసింది. అయితే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె తన పాస్‌పోర్టు కోసం అడిగింది. కానీ పాస్‌పోర్టు ఇచ్చేందుకు మహద్ నిరాకరించడంతో అతడికి మత్తుమందు ఇచ్చి తీసుకునేందుకు నిమిష ప్రయత్నించింది. అయితే డోస్ ఎక్కువ కావడంతో మహద్ మరణించాడు.దాంతో యెమెన్ పోలీసులు నిమిషను హత్య కేసులో అరెస్ట్ చేశారు. ఆమె ముందుగా స్థానిక కోర్టు మరణశక్ష విధించింది. ఆ శిక్షను టాప్ కోర్టు సమర్థించింది. దాంతో ఈ నెల 16న నిమిషకు ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు- ప్రకటించారు. నిమిషకు శిక్ష తప్పించేందుకు చివరి నిమిషం వరకు ప్రయత్నించిన భారత ప్రభుత్వం.. ఇక తాను చేసేదేమీ లేదని చేతులెత్తేసింది. జూలై 16న అమలు చేయాల్సిన మరణశిక్ష చివరి నిమిషంలో వాయిదా పడింది.

# టిటిడికి విరాళంగా ఇంటిని రాసిచిన్న దంపతులు




తిరుమల **జూలై29ప్రజావినికిడి:** ఇటీవల మృతిచెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి భాస్కర్‌రావు స్ఫూర్తితో హైదరాబాద్‌కు చెందిన దంపతులు తమ ఇంటిని టిటిడికి విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు అదనపు ఈవోకు సంబంధిత పత్రాలను అందజేశారు. మల్కాజ్‌గిరిలోని వసంతపురి కాలనీకి చెందిన టి.కనకదుర్గ ప్రసాద్, సునీతా దేవి దంపతులకు సంతానం లేదు. తమ తదనంతరం రూ.18.75లక్షల విలువైన 250 గజాల ఇల్లు శ్రీవారికి చెందేలా వీలునామా రాసి స్వామిపై అపారమైన భక్తిని చాటుకున్నారు. ఇటీవల మాజీ ఐఆర్ఎస్ అధికారి భాస్కర్‌రావు వీలునామా ద్వారా రూ.3కోట్ల విలువైన ఇల్లు, రూ.66లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లను విరాళంగా ఇచ్చిన విషయం తెలిసిందే. ఆయన నుంచి స్ఫూర్తి పొందిన మల్కాజ్‌గిరికి చెందిన దంపతులు తమ ఇంటికి సంబంధించిన ఆస్తి పత్రాలను తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి అప్పగించారు. భక్తితో ఇంటిని విరాళంగా ఇవ్వడం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని వెంకయ్యచౌదరి అన్నారు. టి.కనకదుర్గ ప్రసాద్, సునీతా దేవి దంపతులను ఆయన అభినందించారు.

# ప్రధాని మోదీపై విరుచుకుపడిన సోనియాగాంధీ

**జూలై29ప్రజావినికిడి**



గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సంక్షోభంపై 'నీచమైన మౌనం' వహిస్తున్నారని ఆమె ఆరోపించారు. గాజా ప్రజలకు మద్దతుగా భారతదేశం 'స్పష్టమైన, ధైర్యవంతమైన' వైఖరిని తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సోమవారం దైనిక్ జాగరణ్‌లో ప్రచురితమైన ఆమె వ్యాసంలో ఈ మేరకు పేర్కొన్నారు. 'గాజా సంకట్ పర్ మూక్‌దర్శక్ మోదీ సర్కార్' (గాజా సంక్షోభంపై మౌనంగా ఉన్న మోదీ సర్కార్) అనే శీర్షికతో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియా గాంధీ ఇజ్రాయెల్ చర్యలను 'బార్బరిక్' (అనాగరికం), 'జెనోసైడ్' (మారణహోమం)గా అభివర్ణించారు. గాజాలో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ విధించిన సైనిక నిర్బంధం, ఔషధాలు, ఆహారం, ఇంధన సరఫరాను క్రూరంగా నిరోధించడం 'మానవత్వానికి వ్యతిరేకమైన నేరం' అని ఆమె ఆరోపించారు. గాజా సంక్షోభంపై ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన వైఖరి తీసుకోకపోవడం 'రాజ్యాంగ విలువలకు ద్రోహం' అని ఆమె తీవ్రంగా విమర్శించారు.

2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడులు, ఇజ్రాయెలీ బందీలపై కొనసాగిస్తున్న చర్యలను తాను ఏమీ సమర్థించబోనని సోనియా స్పష్టం చేశారు. అయితే, ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజా పౌరులపై చేపట్టిన ప్రతీకార చర్యలు 'అత్యంత దారుణమైనవి, నేరపూరితమైనవి' అని ఆమె ఆరోపించారు. గత రెండేళ్లలో గాజాలో 55,000 మంది పౌరులు, అందులో 17,000 మంది పిల్లలు మరణించారని, చాలా వరకు నివాస

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# టెస్ట్ క్రికెట్‌లో రికార్డుల వర్షం కురిపిస్తున్న జడేజా

రవీంద్ర జడేజా మోకాలికి 2022 ఆగస్టులో గాయం అయింది. కానీ, ఇప్పుడు ఆయన పూర్తిగా కోలుకుని, టీమిండియాలోకి తిరిగి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు అవుతోంది. తిరిగి వచ్చినప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో జడేజా ప్రదర్శన గురించి మాత్రమే అందరూ మాట్లాడుకుంటున్నారు. పరుగులు, వికెట్లు, హాఫ్ సెంచరీలు.. ఇలా ఎన్నో రికార్డుల్లో ఆయన పేరు ముందున్నాయి. గాయం నుంచి కోలుకున్నాక జడేజా పెద్ద పెద్ద ఆటగాళ్లపైనే పైచేయి సాధించడం విశేషం. 2022 ఆగస్టులో గాయపడిన జడేజా, 5 నెలలు ఆటకు దూరమయ్యాడు. 2023 ఫిబ్రవరిలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతో మళ్ళీ టీమిండియాలోకి వచ్చాడు. గాయం తర్వాత ఎంత బాగా ఆడతాడో, దానికి ట్రైలర్‌గా రంజీ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడు. తమిళనాడుతో జరిగిన ఆ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. అందులో 7 వికెట్లు ఒకే ఇన్నింగ్స్‌లో వచ్చాయి. ఆ ట్రై మ్యాచ్‌లో బాగా ఆడిన జడేజా, టీమిండియా తరఫున టెస్ట్ క్రికెట్‌లో బరిలోకి దిగినప్పుడు కూడా తన పవర్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపించాడు. గాయం నుంచి తిరిగి వచ్చి రెండేళ్లకు పైగా అవుతోంది. ఈ సమయంలో ఎప్పుడూ తన ప్రదర్శనలో తగ్గలేదు. గాయం తర్వాత అతని ఆటలో స్థిరత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ స్థిరమైన ప్రదర్శన వల్ల రవీంద్ర జడేజాకు చాలా లాభం చేకూరింది. గాయం నుంచి తిరిగి వచ్చాక టెస్ట్ క్రికెట్‌లో ఆయన మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, రెండో అత్యంత విజయవంతమైన బౌలర్. అత్యధిక అర్ధ సెంచరీలు సాధించడంలో రెండో స్థానంలో ఉన్నాడు. ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన వారిలో నెంబర్ వన్గా ఉన్నాడు. అంతేకాదు, జడేజా ఇప్పుడు టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో కూడా నెంబర్ 1గా నిలిచాడు. 2022 ఆగస్టులో గాయం నుంచి కోలుకున్న తర్వాత రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో 24 మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో 1301 పరుగులు చేయడంతో పాటు 88 వికెట్లు తీశాడు. ఈ సమయంలో ఆయన 11 సార్లు అర్ధ సెంచరీకి పైగా స్కోర్లు సాధించాడు (2 సెంచరీలు కూడా ఉన్నాయి). అలాగే, 2 సార్లు ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 10 వికెట్లు తీసి అద్భుతం చేశాడు. గాయం నుంచి తిరిగి వచ్చిన తర్వాత, రవీంద్ర జడేజాను టెస్ట్ క్రికెట్‌లో ఆపడం కష్టంగా మారింది. అతని బ్యాటింగ్ సగటు విరాట్ కోహ్లీ, ట్రావిస్ హెడ్, బాబర్ అజామ్, మార్నస్ లబుషేన్, కేఎల్ రాహుల్, బెన్ స్టోక్స్ వంటి గొప్ప ఆటగాళ్ల కంటే మెరుగ్గా ఉంది. అలాగే, అతని బౌలింగ్ సగటు కూడా మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, మార్క్ వుడ్, క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ వంటి బౌలర్ల కంటే తక్కువగా ఉంది.

..............

# ఇంగ్లాండ్ గడ్డపై సెంచరీల వర్షం

## సిరీస్‌లో ఏకంగా 18 సెంచరీలు

భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాట్స్‌మెన్‌ల హవానే కొనసాగింది. రెండు జట్ల బ్యాట్స్‌మెన్‌లు



కలిసి టెస్ట్ క్రికెట్ చరిత్రలో మునుపెన్నడూ జరగని రీతిలో రికార్డులు సృష్టించారు. ముఖ్యంగా భారత యువ సంచలనం శుభమన్ గిల్ ఒకే టెస్ట్‌లో 400 కంటే ఎక్కువ పరుగులు చేసి చరిత్ర సృష్టిస్తే, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఒక టెస్ట్‌లో 5 వికెట్లు తీయడంతో పాటు సెంచరీ సాధించి తన పేరును రికార్డు పుస్తకాల్లో లిఖించుకున్నాడు. సాధారణంగా ఇంగ్లాండ్ పిచ్‌లు పేస్ బౌలర్లకు అనుకూలంగా ఉంటాయని, మేఘావృతమైన వాతావరణంలో స్వింగ్, సీమ్ కూడా ఎక్కువగా ఉంటుందని చెబుతారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నప్పటికీ, మేఘాలు ఉన్నప్పటికీ, ఈ కఠిన పరిస్థితుల్లో కూడా బ్యాట్స్‌మెన్‌లే అదరగొట్టారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఏకంగా 18 సెంచరీలు నమోదయ్యాయి. మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో మొత్తం 5 సెంచరీలు నమోదయ్యాయి. ఇందులో 3 సెంచరీలు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో శుభమన్ గిల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా బ్యాట్ నుంచి వచ్చాయి. ఈ మూడు సెంచరీల పుణ్యమా అని నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవాల్సి వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు మొత్తం 18 సెంచరీలు నమోదయ్యాయి. వాటిలో అత్యధిక సెంచరీలు భారత బ్యాట్స్‌మెన్‌లు సాధించారు. మొత్తం 18 సెంచరీలలో, 11 సెంచరీలు భారత బ్యాట్స్‌మెన్‌లు సాధించగా, 7 సెంచరీలు మాత్రమే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లు చేశారు. శుభమన్ గిల్ ఈ సిరీస్‌లో ఏకంగా 4 సెంచరీలు కొట్టి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇక ఇంగ్లాండ్ తరఫున జో రూట్ 2 సెంచరీలు చేయగా, బెన్ స్టోక్స్, బెన్ డకెట్, హ్యారీ బ్రూక్, జేమ్స్, ఓలీ పోప్ తలో సెంచరీ సాధించారు. సెంచరీల విషయంలో టీమిండియా ఇంగ్లాండ్‌ను అధిగమించింది. ఈ సిరీస్‌లో చివరి టెస్ట్ ఇంకా మిగిలి ఉంది. ఇది జులై 31 నుంచి ది ఓవల్ స్టేడియంలో జరగనుంది. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదో టెస్ట్‌లో శుభమన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి కేవలం 11 పరుగులు చేస్తే చాలు. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా అతను రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈ రికార్డు సునీల్ గవాస్కర్ పేరుతో ఉంది. గవాస్కర్ 1978-79లో ఒక సిరీస్‌లో 732 పరుగులు సాధించారు. గిల్ ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో మొత్తం 722 పరుగులు చేశాడు. చివరి టెస్ట్‌లో ఈ 11 పరుగులు సాధించి గవాస్కర్ రికార్డును బద్దలు కొడతాడా లేదా అనేది ఆసక్తిగా మారింది.

# భారత మహిళా చెస్‌లో నూతన అధ్యాయం

జార్జియాలోని బటూమిలో జరిగిన ఫిడే ప్రపంచ కప్ 2025 ఫైనల్స్‌లో 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ భారత చెస్ చరిత్రలో అద్భుతమైన అధ్యాయాన్ని లిఖించింది. ఈ చారిత్రాత్మక విజయంతో కేవలం ఒక టైటిల్ గెలవడమే కాకుండా.. భారత మహిళా చెస్‌కు సరికొత్త దిశానిర్ధేశం చేసింది. దివ్య సాధించిన ఈ విజయం మహిళా చెస్ రంగంలో మరింత మంది యువ ప్రతిభావంతులకు స్ఫూర్తినిస్తుందని గ్రాండ్ మాస్టర్ ఆర్బీ రమేష్ అభిప్రాయపడ్డారు. దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 టైబ్రేకర్స్‌లో దిగ్గజ క్రీడాకారిణి కోనేరు హంపిని ఓడించి, ఈ టైటిల్‌ను గెలిచిన మొదటి భారతీయురాలిగా నిలిచింది. అంతే కాదు ఆమె దేశానికి 88వ గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించింది. ఈ ఘనత సాధించిన నాలుగో భారతీయ మహిళగా (కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, ఆర్. వైశాలి తర్వాత) ఆమె చరిత్ర సృష్టించింది. ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ పూర్తిగా భారతీయ క్రీడాకారిణుల మధ్య జరిగింది. ఇది భారతీయ చెస్ క్వీన్ కోనేరు హంపి, నాగ్‌పూర్ నుంచి వచ్చిన యువ ఛాలెంజర్ దివ్య దేశ్‌ముఖ్ మధ్య జరిగింది. రాపిడ్ గేమ్స్‌లో ఒక డ్రా కాగా.. రెండో గేమ్‌లో దివ్య నల్లపావులతో అద్భుత విజయాన్ని సాధించింది. వరల్డ్ నంబర్ 5, ప్రస్తుత వరల్డ్ రాపిడ్ ఛాంపియన్ అయిన కోనేరు హంపి చేసిన చిన్న పొరపాట్లను దివ్య తెలివిగా ఉపయోగించుకుంది."దివ్య దేశ్‌ముఖ్ టాన్ జోంగ్‌యీ, హారిక, ఇప్పుడు హంపిని ఓడించింది. ఈ విజయం సాధించడానికి ఆమె అత్యుత్తమ ఆటగాళ్లను ఓడించింది" అని ప్రపంచ చెస్‌లో అత్యంత గొప్ప కోచ్‌లలో ఒకరైన గ్రాండ్‌మాస్టర్ ఆర్బీ రమేష్ మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ అన్నారు. ఇంత చిన్న వయస్సులో ఈ విజయాన్ని సాధించడం నిజంగా అద్భుతమన్నారు. అనేక మంది భారతీయ చెస్ ప్రతిభావంతుల ఎదుగుదలను పర్యవేక్షించిన రమేష్.. దివ్యలో వచ్చిన మార్పు పట్ల గర్వం వ్యక్తం చేశారు. ఆమె ఇక కేవలం దూకుడుగా ఆడే క్రీడాకారిణి కాదన్నారు. ఆమె ఇప్పుడు పటిష్టమైన స్థానాలను ఆడుతోంది,



ఎండ్‌గేమ్‌లను అన్వేషిస్తోందని చెప్పారు. ఒక యూనివర్సల్ ప్లేయర్‌గా మారుతోందని.. ఇది పరిపక్వతకు నిదర్శనమని కొనియాడారు. ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 విజేతగా దివ్య దేశ్‌ముఖ్ 50,000 డాలర్లు (సుమారు ?41.6 లక్షలు) ప్రైజ్ మనీ గెలుచుకుంది. రన్నరప్‌గా నిలిచిన కోనేరు హంపికి 35,000 డాలర్లు (సుమారు ?29.1 లక్షలు) లభించాయి. అయితే ఓపెన్ విభాగంలో విజేతకు 110,000 డాలర్లు లభిస్తుండగా.. మహిళా విభాగంలో సగం కంటే తక్కువ ప్రైజ్ మనీ ఉండటం గమనార్హం."టై-బ్రేక్‌లో, ఆట ఏ వైపుకైనా వెళ్లి ఉండవచ్చు, ఎందుకంటే ఇద్దరూ మంచి ఆటగాళ్లు, చాలా అలసిపోయారు. ఎవరైనా కుప్పకూలి తప్పులు చేసే అవకాశం ఉందని రమేష్ వ్యాఖ్యానించారు. "కాబట్టి దివ్య తన ఆలోచనలను అదుపులో ఉంచుకుని, చివరి తప్పు చేయకపోవడం చాలా మంచి విషయం. అటువంటి పెద్ద టోర్నమెంట్‌లో, కీలకమైన ఆటలో ఇది చాలా ముఖ్యం." అని పేర్కొన్నారు. ఆమె విజయం భారత చెస్ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపు అని కోచ్ రమేష్ స్పష్టం చేశారు. ఇంతకు ముందు కేవలం ముగ్గురు భారతీయ మహిళలు మాత్రమే (గ్రా ం డ్



మాస్టర్ టైటిల్ ను సాధించారని.. ఇప్పుడు ఒక టీనేజర్ ఈ ఘనతను సాధించిందని కోచ్ రమేష్ వెల్లడించారు. ఇది ఒక కీలక క్షణమని.. కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదని, దేశంలో మహిళా చెస్‌కు ఒక జ్యోతిని వెలిగించిన క్షణమని ప్రశంసలు కురిపించారు. ఏళ్లుగా పురుషుల విభాగంలో గుకేష్, అర్జున్, ప్రజ్ఞానంద వంటి టీనేజ్ సంచలనాలను భారత్ తయారు చేసింది. అయితే రమేష్ చెప్పినట్లుగా, మహిళల విభాగంలో అలాంటి స్ఫూర్తి కనిపించలేదు. "ఈ విజయం ఆ పరిస్థితిని మార్చగలదు," అని ఆయన అన్నారు. ఇది ఎక్కువ మంది బాలికలను 18 ఏళ్లు నిండకముందే గ్రాండ్‌మాస్టర్‌లుగా మారాలని కలలు కనేలా ప్రోత్సహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అహ్మదాబాద్‌లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌గా నిలవడం నుంచి బుడాపెస్ట్‌లోని చెస్ ఒలింపియాడ్‌లో బంగారు పతకానికి సహకరించడం వరకు, దివ్య ఎదుగుదల స్థిరంగా, అద్భుతంగా ఉంది. అయితే, బటూమి 2025 ఆమెకు ఒక పట్టాభిషేకం లాంటిది. ఒక ప్రపంచ కప్ ఛాంపియన్, ఒక గ్రాండ్‌మాస్టర్, ఒక టీనేజ్ ట్రెయిల్‌బ్లేజర్‌గా దివ్య దేశ్‌ముఖ్ కేవలం ఒక ట్రోఫీని గెలవడమే కాకుండా – కొత్త తలుపులను తెరిచింది.

# 95 ఏళ్ల రికార్డు పై కన్నేసిన శుభమన్ గిల్

భారత్- ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో భారత యువ సంచలనం శుభమన్ గిల్ పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో 8 ఇన్నింగ్స్‌లలో ఏకంగా 722 పరుగులు సాధించి ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇక్కడితో ఆగకుండా ఇప్పుడు 95 ఏళ్ల నాటి డాన్ బ్రాడ్‌మాన్ అజేయ టెస్ట్ రికార్డును బద్దలు కొట్టేందుకు రెడీ అవుతున్నాడు. సిరీస్‌లోని చివరి టెస్టులో రెండు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడితే, క్రికెట్ చరిత్రలో ఎవరికీ సాధ్యం కాని ఘనతను గిల్ సాధించగలడు. అంటే, ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా డాన్ బ్రాడ్‌మాన్‌ను వెనక్కి నెట్టి చరిత్ర సృష్టిస్తాడు. ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో శుభమన్ గిల్ ఒకసారి కాదు, ఏకంగా నాలుగు సార్లు డాన్ బ్రా... ఉం... సిరీస్‌లో అత్యధిక పరుగులు (974) సాధించిన రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన దిగ్గజ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మాన్ పేరిట ఉంది. ఈ రికార్డును ఆయన 1930లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో నెలకొల్పారు. ఇప్పుడు శుభమన్ గిల్ ఈ 95 ఏళ్ల పాత రికార్డును బద్దలు కొట్టడానికి కేవలం 253 పరుగులు దూరంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రస్తుత సిరీస్ చివరి టెస్ట్‌లో గిల్ ఈ అద్భుతాన్ని చేయగలడు. ఒకవేళ శుభమన్ గిల్ ఈ రికార్డును సాధిస్తే, ఓవల్ టెస్ట్‌లో అతను మొత్తం 4 సార్లు డాన్ బ్రాడ్‌మాన్ రికార్డులను బద్దలు కొట్టినట్లు అవుతుంది. ఒక టెస్ట్ సిరీస్‌లో బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక పరుగులు 974. ఇది డాన్ బ్రాడ్‌మాన్ పేరుతో ఉంది. అయితే, గిల్ ఈ రికార్డును చేరుకోవడానికి ముందు, డాన్ బ్రాడ్‌మాన్ సృష్టించిన మరో మూడు పరుగుల రికార్డులను కూడా దాటాల్సి ఉంటుంది. డాన్ బ్రాడ్‌మాన్ 1934లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో 758 పరుగులు సాధించారు. ఆ తర్వాత, 1931-32లో సౌత్ ఆఫ్రికా జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చినప్పుడు డాన్ బ్రాడ్‌మాన్ 806 పరుగులు చేశారు. మళ్ళీ 1936-37లో ఇంగ్లాండ్ జట్టు యాషెస్ కోసం ఆస్ట్రేలియాకు వచ్చినప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ ఆ సిరీస్‌లోని 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో 810 పరుగులు చేశారు. శుభమన్ గిల్ టార్గెట్ డాన్ బ్రాడ్‌మాన్ 974 పరుగుల రికార్డును ఛేదించడమే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు కూడా అతడు అలా చేయాలని ఆశిస్తున్నారు. అయితే, గిల్ ఆ మార్కును అందుకుంటున్నప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ గతంలో సృష్టించిన మరో 3 రికార్డులను కూడా బద్దలు కొట్టబోతున్నాడని అర్థం. అంటే, ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో గిల్ కేవలం 2 ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, బ్రాడ్‌మాన్ పరుగుల రికార్డులను 4 సార్లు బద్దలు కొట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో శుభమన్ గిల్ 4 టెస్టుల 8 ఇన్నింగ్స్‌లలో 90.25 సగటుతో 722 పరుగులు సాధించాడు. ఇందులో 4 సెంచరీలు కూడా ఉన్నాయి. అతని మిగిలిన ఇన్నింగ్స్‌లు కూడా అదే దూకుడుతో ఉంటే, బ్రాడ్‌మాన్ ప్రపంచ రికార్డు అయిన 974 పరుగుల మార్కును మరింత దగ్గరవుతాడు. అయినప్పటికీ, ఇంకా అవకాశం ఉంది. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగుల రేసులో తన కంటే 4 సార్లు ముందున్న బ్రాడ్‌మాన్‌ను గిల్ ఎన్నిసార్లు అధిగమిస్తాడో చూడాలి. ఒకటి, రెండు, మూడు లేదా మొత్తం 4 సార్లు అలా చేసి 95 ఏళ్ల ప్రపంచ రికార్డును బద్దలు కొడతాడా అనేది ఆసక్తికరంగా మారింది.



# వివాదానికి ఫుల్‌స్టాప్ పడినా?


భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగిన నాలుగో టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ చివరి దశలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య హ్యాండ్‌షేక్ విషయంలో కొంత వివాదం తలెత్తింది. మ్యాచ్ డ్రా అని దాదాపు ఖరారు కాగా.. భారత బ్యాటర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తన తొలి టెస్ట్ సెంచరీలకు చేరువలో ఉన్నారు. ఆ సమయంలో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మ్యాచ్‌ను ముగించి.. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో చేతులు కలపాలని కోరుకున్నాడు. అయితే భారత ఆటగాళ్లు అందుకు నిరాకరించినట్లు తొలుత వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఈ సంఘటనతో ఇంగ్లండ్ ఆటగాళ్లు కొంత అసంతృప్తితో కనిపించారు. ఆ తర్వాత సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్‌గా మారింది. మ్యాచ్ ముగిసిన అనంతరం బెన్ స్టోక్స్.. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో హ్యాండ్‌షేక్ చేయలేదని ఆ వీడియోలో పేర్కొన్నారు. ఈ వీడియో ఆధారంగా బెన్ స్టోక్స్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెడుతూ .. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్, క్రికెట్ వ్యాఖ్యాత మైఖేల్ వాన్ తన సోషల్ మీడియా ఖాతాలో మ్యాచ్ తర్వాత తీసిన ఒక కొత్త వీడియోను షేర్ చేశారు. ఈ వీడియోలో బెన్ స్టోక్స్.. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో చేతులు కలుపుతూ స్పష్టంగా కనిపించాడు. బెన్ స్టోక్స్ చాలా తొందరగా హ్యాండ్‌షేక్ చేసి ముందుకు వెళ్లిపోవడంతో కొందరు కరచాలనం చేయలేదని తప్పుగా భావించి ఆ అపోహతోనే కొన్ని వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారని మైఖేల్ వాన్ ఈ వీడియో ద్వారా వివరించారు. ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు కూడా బెన్ స్టోక్స్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో చేతులు కలుపుతున్న చిత్రాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసి ఈ వివాదంపై స్పష్టతనిచ్చింది. అంతే కాకుండా మ్యాచ్ తర్వాత జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బెన్ స్టోక్స్ స్వయంగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఇద్దరి అద్భుతమైన ఆటతీరును ప్రశంసించాడు. ఇది ఆట పట్ల బెన్ స్టోక్స్ క్రీడాస్ఫూర్తిని తెలియజేస్తుంది. భారత్,



ఇంగ్లండ్ జట్ల మధ్య టెస్ట్ సిరీస్‌లో ఐదో, చివరి మ్యాచ్ జులై 31న లండన్‌లోని ది ఓవల్ స్టేడియంలో జరగనుంది. ఇప్పటికే సిరీస్‌లో ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో ఉండగా.. ఈ మ్యాచ్‌ను గెలిచి టెస్ట్ సిరీస్‌ను 2-2తో సమం చేయాలని శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు పట్టుదలతో ఉంది. ఈ కీలక మ్యాచ్‌లో టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది.

# ఉస్తాద్ భగత్ సింగ్ క్లైమాక్స్ పార్ట్ పూర్తి

పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. పవన్ కల్యాణ్ - హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను నిర్మాణసంస్థ తాజాగా షేర్ చేసింది. దీని -క్లైమాక్స్ పూర్తయినట్లు- తెలిపింది. పవన్ కల్యాణ్ ఎంతో అంకితభావంతో దీని షూటింగ్‌లో పాల్గొన్నారంటూ ఆయనకు కృతజ్ఞతలు చెప్పింది. ఎన్నో భావోద్వేగాలతో కూడిన ఉస్తాద్ భగత్‌సింగ్ క్లైమాక్స్ పూర్తయింది. నబకాంత మాస్టర్ పర్యవేక్షణలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. మరోవైపు 'హరి హర వీరమల్లు' ప్రచారంలో పవన్ కల్యాణ్ భాగమయ్యారు. అదే మెరుపు వేగంతో 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఇది ఆయన అంకితభావానికి, కష్టపడి పనిచేసే స్వభావానికి నిదర్శనమని నిర్మాణ సంస్థ తెలిపింది ఈ విషయాన్ని తెలుపుతూ సెట్‌లో పవన్, హరీశ్ శంకర్‌ల ఫొటోను పంచుకుంది. గబ్బర్ సింగ్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రానున్న చిత్రం కావడంతో దీనిపై సినీప్రియులు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, స్పెషల్ వీడియోలు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. ఇక పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.







# సతీలీలావతిగా లావణ్య త్రిపాఠి

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి' తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా దీని టీ-జర్‌ను టీ-మ్ విడుదల చేసింది. సోషల్ మీడియాలో వచ్చే కౌంటర్స్, సరదాగా సాగే పంచ్‌లతో ఈ వీడియో నవ్వులు పూయిస్తోంది. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

# వార్నర్‌కు బాహుబలి కిరీటం




డేవిడ్ వార్నర్.. క్రికెట్ అభిమానులకే కాదు.. సినీప్రియులకు ఎంతో ఇష్టమైన వ్యక్తి. తెలుగు సినిమా పాటలకు తనదైన ÷-టసైల్‌లో డ్యాన్స్ వేస్తూ అలరిస్తుంటారు. 'బాహుబలి' సినిమాపై ఆయన చేసిన వీడియోలు కూడా అప్పట్లో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఇప్పుడీ క్రికెటర్‌కు మన దర్శకధీరుడు రాజమౌళి 'బాహుబలి' కీరిటాన్ని పంపనున్నారు. ఇండియన్ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది 'బాహుబలి'. ఈ చిత్రం విడుదలై 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దీన్ని మరోసారి ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా డేవిడ్ గతంలో తాను ధరించిన బాహుబలి కాస్ట్యూమ్ లుక్స్‌ను తాజాగా మరోసారి పంచుకున్నారు. 'కిరీటం ఉన్న ఫొటో బాగుందా? లేని పిక్ నచ్చిందా?' అని క్యాప్షన్ పెట్టారు. దీనికి రాజమౌళి రిప్లై ఇచ్చారు. హాయ్ డేవిడ్.. మీరిప్పుడు మాహిష్మతి సామ్రాజ్యానికి నిజమైన రాజులా తయారవ్వండి. నేను ఈ కిరీటాన్ని పంపుతున్నానని అన్నారు. దానికోసం ఎదురుచూస్తుంటానని క్రికెటర్ చెప్పారు. 'మీరు ఆస్ట్రేలియాలో ఈ సినిమాను మరోసారి చూడండి' అని టీమ్ మరో కామెంట్ పెట్టింది. దీనికి వార్నర్ ఓకే అంటూ థంబ్ పెట్టారు. రెండు భాగాలుగా అలరించిన ఈ బ్లాక్‌బస్టర్ ఇప్పుడు ఒకే పార్ట్‌గా రానుంది. 'బాహుబలి: ది ఎపిక్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఇది విడుదల కానున్న విషయం తెలిసిందే.

## పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో పొంగిపోయిన

# బాలీవుడ్ నటి కంగన రనౌత్

### 'ఎమర్జెన్సీ'లో నటించిన కంగనను స్ట్రాంగర్ నటిగా పేర్కొన్న పవన్

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన తాజా చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. సాధారణంగా ప్రమోషన్లకు దూరంగా ఉండే పవన్, రాజకీయాల్లోకి వచ్చాక విడుదలైన తొలి సినిమా కావడంతో తన వ్యూహాన్ని మార్చుకున్నారు. 'హాటర్‌ఫ్లై' యూట్యూబ్ చానల్‌లో జరిగిన రాపిడ్ ఫైర్ రౌండ్‌లో పవన్ తన ఆదర్శ సహనటిగా ప్రియాంక చోప్రా లేదా కరీనా కపూర్‌ల కంటే బాలీవుడ్ క్వీన్ కంగన రనౌత్‌ను ఎంచుకున్నారు. ఈ ఎంపికపై మండీ ఎంపీ కంగన రనౌత్ స్పందిస్తూ పవన్ తనను 'స్ట్రాంగర్' నటిగా పేర్కొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.






# మత్స్య కన్యగా ఫరియా అబ్దుల్లా..

### చీరలో చిలిపితనం!

టాలీవుడ్‌కి జాతిరత్నాలు వంటి బ్లాక్‌బస్టర్ మూవీ ద్వారా పరిచయమైన ఫరియా అబ్దుల్లా, మొదటి సినిమా నుంచే తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో అందర్నీ ఆకట్టుకుంది. కేవలం హాస్య భరిత పాత్రలకే కాదు, ఫ్యాషన్, గ్లామర్ విభాగాల్లోనూ ఆమె తనదైన స్టయిల్‌తో చూపిస్తోంది. తాజాగా ఫరియా షేర్ చేసిన చీరలోని గ్లామరస్ ఫోటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. ట్రాన్స్‌పరెంట్ స్టైలిష్ చీరలో ఫరియా వేసిన హావభావాలు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. "మత్స్యకన్య వైబ్స్" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్‌కు తగ్గట్టే, ఆమె ఈ లుక్‌లో ఒక అందమైన జలకన్యలా మెరిసిపోతోంది. చీరతోపాటు స్లీవ్‌లెస్ బ్లౌజ్, లాంగ్ హెయిర్, కాంతివంతమైన మేకప్ ఆమె లుక్‌ని మరింత హైలైట్ చేశాయి. కెమెరా ముందు సునాయాసంగా ఇచ్చిన పోజులు చూసి ఫ్యాషన్ ప్రేమికులు ఫిదా అవుతున్నారు. ఫరియా అబ్దుల్లా మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు పొందినప్పటికీ, ఆ తర్వాత మళ్లీ అదే స్థాయిలో హిట్స్ అందుకోలేకపోయింది. అయినా, ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్సింగ్ స్కిల్స్, మరియు కమెడియన్ టైమింగ్ కారణంగా ప్రేక్షకుల్లో ఓ స్థిరమైన క్రేజ్‌ను నిలుపుకుంటోంది. ఇటీవల కొన్ని ఓటీటీ ప్రాజెక్టుల్లోనూ కనిపించిన ఫరియా, కథల ఎంపికలో తనదైన దృష్టిని చూపుతోంది. ఫరియా కెరీర్‌కి ఈ ఫోటోషూట్స్ ఓ వెరైటీ అడ్డా లాగా మారుతున్నాయి. గ్లామరస్ లుక్స్‌తో పాటు ట్రెడిషనల్ డ్రెస్‌లలోనూ ఆమె కనిపిస్తూ, తనలోని గ్లామర్‌కి కొత్తగా నిర్వచనం ఇస్తోంది. ఒక క్రేజీ సీక్వెల్ లో నటిస్తుందన్న వార్తలు ఇప్పటికే బజ్ క్రియేట్ చేస్తున్నాయి. దానికి తోడు ఈ లుక్‌తో ఆమె ట్రెండ్ సెట్ చేయడం ఫ్యాషన్ వర్గాల్లో హైలైట్ అవుతోంది. చూస్తుంటే త్వరలోనే ఈ మత్స్యకన్య ముందు మరిన్ని అవకాశాలు క్యూ కట్టడం ఖాయమే.




# విజయవాడ వేదికగా 10న వార్-2 ప్రీరిలీజ్ వేడుక




యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ మల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. రిలీజ్ కు గట్టిగా రెండు వారాలు ఉంది. ఇద్దరు బడా స్టార్స్ ఉన్న సినిమాకు ప్రస్తుతం ఉన్నబజ్ సరిపోదు. అందుకే తెలుగు హక్కులు దక్కించుకున్న నిర్మాత కమ్ డిస్ట్రిబ్యూటర్ వార్ 2 కోసం భారీ ఎ÷-లానింగ్ రెడీ చేస్తున్నాడు. అందులో భాగంగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రంగం సిద్ధం చేస్తున్నాడు. కానీ ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ తో సెన్సేషన్ క్రియేట్ చేయాలనీ నాగవంశీ వ్యూహ రచన చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో విజయవాడ లో ఆగస్టు 10న వార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించనున్నారు. నిన్న, మొన్నటి వరకు కేవలం ఊహాగానాలు వినిపించగా ఇప్పుడు అక్కడే ఫిక్స్ చేసినట్టు- తెలుస్తోంది. ఈ వేడుకకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో పాటు- బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కూడా హాజరుబోతున్నారట. అదే జరిగితే వార్ 2 ఈవెంట్ హిస్టారీ క్రియేట్ చేయడం ఖాయం.

# మహావతార్ నరసింహ అద్భుతం

### చిత్ర బృందాన్ని మెచ్చుకున్న ప్రభాస్




ప్రస్తుతం భారతీయ బాక్సాఫీస్ వద్ద పురాణగాథలకు మంచి డిమాండ్ ఉంది. తెలిసిన కథే అయినా ఆసక్తికరంగా తీర్చిదిద్ది అందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తున్నారని ఇటీవల పలు సినిమాలు నిరూపించాయి. ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తోంది 'మహావతార్ నరసింహ', ప్రముఖ నిర్మాణసంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన ఈ విజువల్ వండర్‌కు చిన్నా, పెద్దా అందరూ ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా 3డీలో సరికొత్త అనుభూతిని పంచుతోంది. తాజాగా మూవీని చూసిన అగ్ర కథానాయకుడు ప్రభాస్ చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. పవర్‌ఫుల్ విజన్‌తో 'మహావతార నరసింహ'ను వాస్తవంలోకి తీసుకొచ్చిన హోంబలే ఫిల్మ్స్‌కు శుభాకాంక్షలు. సినిమా నాకెంతో నచ్చింది. యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన యాక్షన్ సన్నివేశాలు, కథాగమనం అద్భుతంగా ఉన్నాయి. ఈ అపురూప విజయం సాధించిన దర్శకుడు అశ్విన్‌కుమార్, చిత్ర బృందానికి అభినందనలని పేర్కొన్నారు. ప్రభాస్ పోస్ట్‌కు హోంబలే చిత్రబృందం స్పందించింది. సినిమాపై ఆయన అభిప్రాయంపై కృతజ్ఞతలు తెలిపింది.

# 'రాజాసాబ్' నుంచి సంజయ్ దత్ లుక్ విడుదల

రెబల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు మారుతి కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'రాజాసాబ్'. హారర్ కామెడీ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే గ్లింప్స్ విడుదల కాగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. కాగా, ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్న బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ లుక్ ఒకటి తాజాగా విడుదల చేశారు. ఈ రోజు ఆయన బర్త్ డే సందర్భంగా మేకర్స్ 'రాజాసాబ్' నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై హైప్ క్రియేట్ చేసేలా ఉంది. భారీగా పెరిగిన తలవెంట్రుకలు, గడ్డంతో సంజయ్ దత్ పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు తాజా స్టిల్ చూస్తుంటే అర్థమవుతోంది. కాగా, ఈ మూవీలో డార్లింగ్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613